


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 126 | మంగళవారం 6 - 1 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 126 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 6 TUESDAY January 2026 PAGES : 8 Rs :2-00

# మాతృభాష మన మూలాలకు, మన సంస్కృతికి ప్రతీక: సీఎం చంద్రబాబు


- గుంటూరులో ప్రపంచ తెలుగు మహాసభలకు హాజరైన సీఎం చంద్రబాబు
- రాజమహేంద్రవరంలో తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి
- ప్రపంచవ్యాప్తంగా 10 కోట్ల మంది తెలుగు మాట్లాడుతున్నారని వ్యాఖ్య
- తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఎన్టీఆర్ చాటిచెప్పారని కొనియాడిన సీఎం



అమరావతి: మాతృభాష మన మూలాలకు, మన సంస్కృతికి ప్రతీక అని, ప్రపంచంతో పోటీ పడేందుకు ఆంగ్లం అవసరమే అయినప్పటికీ మాతృభాషను విస్మరిస్తే మన ఉనికినే కోల్పోయినట్లు అవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాజమండ్రిలో తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆయన ప్రకటన చేశారు. గుంటూరులోని శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక నగరంలో మూడు రోజులుగా జరుగుతున్న మూడో ప్రపంచ తెలుగు మహాసభల ముగింపు వేడుకల్లో సోమవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "సంక్రాంతి కంటే ముందు వచ్చిన పండుగ ఈ ప్రపంచ తెలుగు మహాసభలు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు పేరును ఈ వేదికకు పెట్టడం చాలా సంతోషంగా ఉంది" అని పేర్కొన్నారు. తెలుగు భాషకు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని, దేశంలో వందలాది భాషలు ఉన్నప్పటికీ ప్రాచీన హోదా పొందిన ఆరు భాషల్లో తెలుగు ఒకటని గుర్తుచేశారు. హిందీ, బెంగాలీ, మరాఠీ తర్వాత దేశంలో అత్యధికంగా మాట్లాడే నాలుగో భాష తెలుగు అని, ప్రపంచవ్యాప్తంగా సుమారు 10 కోట్ల మంది తెలుగు మాట్లాడుతున్నారని వివరించారు. ఈ మహాసభలకు దాదాపు 40 దేశాల నుంచి ప్రతినిధులు హాజరుకావడం తెలుగు భాష గొప్పతనానికి నిదర్శనమని అన్నారు. ఆధునిక తెలుగు భాషకు పితామహుడైన గిడుగు వెంకట రామ్మూర్తి సేవలను తెలుగు జాతి ఎప్పటికీ మరువలేదని చంద్రబాబు కొనియాడారు. "'నేను తెలుగువాణ్ణి.. నాది తెలుగుదేశం' అని గర్వంగా చాటిచెప్పిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్' అని ప్రశంసించారు. 1985లోనే ఎన్టీఆర్ ముందుచూపుతో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని హైదరాబాద్‌లో స్థాపించారని గుర్తుచేశారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో రాష్ట్ర విభజన తర్వాత రాజమహేంద్రవరంలో తెలుగు వర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని భాషను సులభంగా పరిరక్షించుకోవచ్చని చంద్రబాబు సూచించారు. "ప్రస్తుతం ఎన్నో కొత్త యాప్‌లు అందుబాటులోకి వచ్చాయి. మనం తెలుగులో మాట్లాడితే చాలు, అవి సమాధానం చెబుతున్నాయి. టైప్ చేయడం రాని వారు కూడా సాంకేతికత సాయంతో భాషను వినియోగించుకునే సౌలభ్యం ఏర్పడింది" అని వివరించారు. తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు, వాటిని భావి తరాలకు అందించేందుకు ఇలాంటి మహాసభలు ఎంతో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. జనవరి 3న ప్రారంభమైన ఈ మహాసభలు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రపంచ నలుమూలల నుంచి తెలుగు భాషాభిమానులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# చట్ట పరిధిలో ఫిర్యాదిదారుల అర్జీలను పరిష్కరించాలి

## జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్



రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 05

ఫిర్యాదిదారుల అర్జీలను చట్టపరిధిలో విచారించి, నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ అర్జీదారులకు భరోసా కల్పించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదిదారుల అర్జీలను జిల్లా ఎస్పీ స్వయంగా స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, భర్త, అత్తారింటి వేధింపులు, భూ వివాదాలు, ప్రేమ పేరుతో మోసం, నగదు లావాదేవీలకు సంబంధించిన మోసాలు తదితర పలు సమస్యలను ఫిర్యాదిదారులు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు. అర్జీలను చట్టపరిధిలో విచారించి, నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ ఫిర్యాదీదారులకు భరోసా కల్పించారు. వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో ఎస్పీ ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదు అర్జీలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్టపరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి పంపవలెనని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 67 అర్జీలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పీ పి. జగదీష్ నాయక్, పీజీఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ పి. ప్రభాకర్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ రైతులకు బ్యాంకుల రుణాలు పెంచాలి




రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 05:

వ్యవసాయ, వ్యవసాయేతర పంటలకు బ్యాంకుల నుంచి మంజూరు చేసే రుణాలు పెంచాలని జిల్లాస్థాయి కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. వ్యవసాయ, వ్యవసాయేతర పంటల ఖర్చులపై అంచనాల కమిటీ జిల్లాస్థాయి సమావేశం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. రానున్న ఖరీఫ్, రబీ సీజన్లలో పంటలకు అయ్యే ఖర్చు, వాటి అంచనాల ఆధారంగా రుణాలు పెంచాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం పంట సాగు చేసే రైతులకు గతేడాదిలో ఒక ఎకరాకు రూ.46 వేల నుంచి రూ.52 వేల వరకు రుణాలు ఇస్తున్నామన్నారు. పంటల సాగుకు ఖర్చులు పెరిగినందున బ్యాంకుల నుంచి ఇస్తున్న రుణాలు చాలడం లేదని రైతులు తమ అభిప్రాయాలను వెల్లడించారన్నారు. వారి అభ్యర్థనల మేరకు జిల్లాస్థాయి కమిటీ పరిశీలించిన తదుపరి వ్యవసాయ, ఉద్యానవన, మత్స్యకారులు, పశు పోషకులు, మేకలు, గొర్రెల పోషకులు తమ ఉపాధిని మెరుగుపరచుకోవడానికి ప్రస్తుతం ఇస్తున్న రుణాలకు 10 శాతం పెంచాలని చర్చించారు. 198 రకాలలో పంటల పెట్టుబడి రుణాలు పది శాతం పెంచాలని కమిటీ ఆమోదించిందన్నారు. బ్యాంకులు, సహకార సంఘాల సంస్థల నుంచి రుణం మంజూరు చేయడానికి పెంచాలని సూచించారు. పాడి గేదెలు, మేకలు, గొర్రెలు, కోళ్ళు పెంచడం ద్వారా ఆదాయం మరింత మెరుగుపడుతుందని విషయాలపై గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధి చెందుతుందని, రైతులకు పరోక్షంగా ఆదాయం మరింత వృద్ధి చెందుతుందన్నారు. పొగాకు పంటకు ప్రస్తుతం రూ.1.10 లక్ష రుణం ఇస్తుండగా 10 శాతం పెంపుదలతో రూ.1.20 లక్షల రుణం పొందే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా కమిటీ తీసుకున్న నిర్ణయాలు, తీర్మానాలను రాష్ట్రస్థాయి కమిటీకి ప్రతిపాదిస్తూ ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు. తద్వారా రైతులకు మరింత మేలు జరగనుందన్నారు. ఈ సమావేశంలో కమిటీ కన్వీనర్ పిడిసిసి బ్యాంకు సీఈవో ఫణి కుమార్, నాబార్డు డీడీఎం రవికుమార్, ఎల్డిఎం శివ కృష్ణ, వ్యవసాయ శాఖ ఇన్చార్జి జెడి అన్నపూర్ణ, పశుసంవర్ధక శాఖ జెడి వేణుగోపాల్, మత్స్యశాఖ డిడి గాలి దేముడు, కమిటీలోని బ్యాంకు అధికారులు, అనుబంధశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్-జి రామ్ జి పేరు మార్పు పై గ్రామ సభలు విస్తృతంగా చేపట్టాలి

రాయల్ జర్నలిజం(బాపట్ల), జనవరి 05

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వికసిత్ భారత్-జి రామ్ జి గా పేరును మార్పు చేసిన నేపథ్యంలో గ్రామ సభలు విస్తృతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు వినతి పత్రాల ద్వారా తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవించారు. అక్కడికక్కడే కలెక్టర్ వారికి పరిష్కార మార్గం చెప్పారు. కొన్నిటిని పరిశీలన, మరికొన్నిటిని క్షత్రస్థాయిలో విచారించాలని సంబంధిత అధికారులకు పురమాయించారు. cవికసిత్ భారత్-జి రామ్ జిc పథకంపై రూపొందించిన గోడ పత్రాలు, కరపత్రాలను కలెక్టర్ విడుదల చేశారు. ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం పేరు మార్చిన విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ చెప్పారు. 125 రోజులు ఉపాధి కల్పించడమే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. గ్రామసభ వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికతో పథకాన్ని సమర్థంగా అమలు చేయాల్సి ఉందన్నారు. నిరుపేదలకు మెరుగైన హామీ ఇవ్వడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయాలన్నారు. ఇందు కొరకు గ్రామాలలో విస్తృత ప్రచారం చేయాలన్నారు. పిజిఆర్ఎస్ లో నమోదైన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. పిజిఆర్ఎస్ అర్జీలపై సక్రమంగా ఆడిట్ నిర్వహించాలన్నారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించుకోరాదని సూచించారు. గత నెలలో బాపట్ల జిల్లాలో 1,009 ఈ ఫైల్స్ నమోదయ్యాయన్నారు. మొత్తంగా ఇప్పటివరకు రెవిన్యూశాఖలోనే అత్యధికంగా ఈ ఫైల్స్ వచ్చాయన్నారు. ఏపీఎస్ ఆర్టీసీ, విద్యుత్ శాఖలో డిసెంబర్ నెల మొత్తం మీద ఒకటి కూడా నమోదు కాకపోవడం ఏమిటని అధికారులను నిలదీశారు. ప్రభుత్వ ఉద్యోగులంతా తప్పనిసరిగా ఐజిఓటీలో నైపుణ్య శిక్షణలు పొందాలని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగు దిద్దడానికే రాష్ట్ర ప్రభుత్వం ఐజిఓటి ద్వారా ఆన్ లైన్ శిక్షణలు ఇస్తుందన్నారు. విధుల నిర్వహణపై సాంకేతిక పరిజ్ఞానంతో ఎప్పటికప్పుడు నవీకరణ విధానంలో ప్రభుత్వం శిక్షణలిస్తుందన్నారు. ప్రతి ఉద్యోగి విధిగా శిక్షణ పొందాలన్నారు.




పంచాయతీశాఖలో ఉద్యోగులు 1.28 లక్షల శిక్షణలు పొందాల్సి ఉండగా పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. విద్యాశాఖలోను 53 వేల శిక్షణలు జరగకపోవడంపై నిలదీశారు. ప్రజలకు సుపరిపాలన అందించే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతను గుర్తించకపోతే ఎలా పనిచేస్తారని నిలదీశారు. ఎన్నికల ఓటర్ల జాబితా తయారీలో దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. పర్చూరు నియోజకవర్గంలో 350 దరఖాస్తులు పెండింగ్ ఉండడం ఏమిటని వివరాలు అడిగి తెలుసుకున్నారు. చీరాల నియోజకవర్గంలో నూతనంగా ఓటు హక్కు కొరకు దరఖాస్తులు చేసుకున్న వారి అర్జీలను పెండింగ్ లో ఉంచడం ఏమిటని ఆరా తీశారు. త్వరగా పరిష్కరించాలని సూచించారు. యద్దనపూడి మండలంలో ఫామ్-7 కింద 45 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, కారంచేడు మండలంలో ఫామ్-8 కింద నమోదైన 248 దరఖాస్తులు పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరించి ఆర్వోలు పనిచేయాలని ఆదేశించారు. రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు జిల్లాలో పెంచాలన్నారు. ఆర్మీ ఫ్లాగ్ డే, అమరవీరుల కుటుంబాలను గుర్తించుకుని విరాళాలు సేకరణ మరింతగా పెరిగాలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఉప కలెక్టర్ లవన్న, వీక్షణ సమావేశం ద్వారా ఆర్ డి ఓ లు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలి

రాయల్ జర్నలిజం(బాపట్ల), జనవరి 05:



రెవెన్యూ క్లినిక్ లు సమర్థంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా ప్రారంభించామని కలెక్టర్ ప్రకటించారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్ శిబిరాలను కలెక్టర్ సోమవారం పరిశీలించారు. రెవెన్యూ సమస్యలపై ప్రజల నుంచి వస్తున్న అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ క్లినిక్ లపై ఆర్డిఓలు ప్రతి సోమవారం ఒక్కొక్క గ్రామానికి వెళ్లాలని ఆయన సూచించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని క్షత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. అనంతరం రెవెన్యూ క్లినిక్ లలో ఏర్పాటుచేసిన నాలుగు శిబిరాలను ఆయన పరిశీలించారు. ప్రజలకు అందుబాటులో ఉంచిన రెవెన్యూ దస్త్రాలు, వాటి పరిష్కారం ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సమస్యలు పూర్తిగా పరిష్కరించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అన్నారు. జిల్లాలోని ప్రజలంతా ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఆర్ ఆర్ సి ఉప కలెక్టర్ లవన్న, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# వీఆర్వోల సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాసరావు



రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 05: పర్చూరు మండల విఆర్వోల కార్యవర్గ సంఘం అధ్యక్షనిగా యార్లగడ్డ శ్రీనివాసరావు ఎన్నుకున్నట్లు ఆ సంఘ సభ్యులు తెలిపారు. సోమవారం తాహసిల్దార్ కార్యాల యంలో పర్చూరు మండల వీఆర్వోల సంఘం కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఉపాధ్యక్షనిగా ముత్యాల శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శిగా మేరీగ కవిత,సహాయ కార్యదర్శిగా కారసాల అనూష, ట్రెజరర్ గా షేక్ హుస్సేన్ లను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు పేర్కొన్నారు. వీఆర్వోల సమస్యలను పరిష్కరిస్తారని నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు శ్రీనివాసరావు తెలిపారు. కార్యవర్గ నియామక పత్రం తాహసిల్దార్ బ్రహ్మయ్య నుండి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వీఆర్వోలు పాల్గొన్నారు.

# ప్రమాణాలకు అనుగుణంగా రోగ నిర్ధారణ పరీక్షల నిర్వహించాలి

రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 05: ప్రమాణాలకు అనుగుణంగా ల్యాబ్ టెక్నీషియన్ లు రోగ నిర్ధారణ పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించగలిగినప్పుడే రోగులకు సరైన న్యాయం జరుగుతుందని బాపట్ల జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ విజయమ్మ అన్నారు. బాపట్ల జిల్లా ల్యాబ్ టెక్నీషియన్ నెలవారి సమీక్ష సమావేశం సోమవారం స్థానిక ఎన్జీఓహోమ్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయమ్మ మాట్లాడుతూ లేబరేటరీల్లో కచ్చితంగా సమయపాలన పాటించాలని ప్రతి రోగి యొక్క పరీక్షల డేటాను అదే రోజు ఈ హెచ్ ఆర్ చేయాలని ఆదేశించారు. అనంతరం బాపట్ల జిల్లా ఎయిడ్స్ లెప్రసి, కుష్ఠ నిర్మూలన అధికారి డాక్టర్ సోమ్లా నాయక్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ వైద్యశాలలో విధిగా క్షయ నిర్ధారణ కళ్లె పరీక్షలు జరగాలని, అలాగే త్వరలో కుష్టు నిర్ధారణ పరీక్షల పైన ల్యాబ్ టెక్నీషియన్ లకు శిక్షణ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. జిల్లా ఇంచార్జి మలేరియ అధికారి రత్న మన్మోహన్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో, పీహెచ్సీలలో జ్వర అనుమానిత రోగులకు వైద్యుని



పర్యవేక్షణలో మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, ప్లేట్లెట్ పరీక్షలు నిర్వహించాలని అలాగే క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు మగ ఆరోగ్య కార్యకర్తలు జ్వర పీడితుల నుంచి రక్తపూతలు సేకరించాలని వాటిని స్థానిక పీహెచ్సీ ల్యాబ్ లకు పరీక్షల కొరకు పంపినపుడు, సకాలంలో స్లైడ్ లను ల్యాబ్ టెక్నీషియన్ పరీక్షంచి రిపోర్టులను ఆన్లైన్లో ఐ హెచ్ ఐ పి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారులు, వివిధ పి.హెచ్.సిహెచ్సి అర్బన్ హెల్త్ సెంటర్స్ ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భవనాలకు అవసరమైన భూమిని కేటాయించాలి.... కలెక్టర్ వినోద్ కుమార్




రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 05 :
జిల్లా కేంద్రంతో పాటుగా రెవిన్యూ డివిజన్ల పరిధిలో వివిధ ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణాల కోసం, భూమిని త్వరగా కేటాయించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ నందు జాయింట్ కలెక్టర్ భావన,డి ఆర్ ఓ.జి.గంగాధర్ గౌడ్ లతో కలసి జిల్లా కేంద్రం తో పాటుగా రెవిన్యూ డివిజన్ల పరిధిలో ప్రభుత్వ భవనాల నిర్మాణాలకు అవసరమైన భూ సేకరణ, భూమి కేటాయింపులు మరియు నేషనల్ హైవే యన్ హెచ్ 544, ఎన్ హెచ్ 167 ఏ, ఎన్ హెచ్ 16, రైల్వే, ఇరిగేషన్ వంటి అంశాలకు సంబంధించి బాపట్ల,చీరాల,రేపల్లె రెవెన్యూ డివిజన్ల అధికారులు, తహశీల్దార్లు బీసీ ఇన్కమ్ టాక్స్ సైనిక్ సంక్షమం పోలీస్ సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కేంద్రం తో పాటుగా రెవిన్యూ డివిజన్ల పరిధిలో వివిధ ప్రభుత్వ కార్యాలయ భవనాల నిర్మాణాలకు అవసరమైన భూమిని త్వరగా కేటాయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పట్టదార్ పాసు బుక్స్ లో ఏమైనా తప్పులు ఉంటే సరిచేసి,తప్పులు లేని పాస్ బుక్స్ పంపిణీ చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. జిల్లా లో రహదారుల నిర్మాణాలకు అవసరమైన భూమిని ఇవ్వాలని, పనులు జరుగుతున్న జాతీయ మరియు ఆర్ డ బి రహదారుల పనులు పూర్తి చేయాలఎన్ హెచ్ ఏ-167 ఏ, ఎన్ హెచ్ ఏ-544జి, ఎన్ హెచ్ ఏ-16, ఎన్ హెచ్ ఏ-216 రహదారులకు భూమి త్వరగా కేటాయించాలన్నారు. అలాగే భూములు ఇచ్చిన రైతులకు నష్టపరిహారం వేగంగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి భూమి సేకరణ చేయాలన్నారు. నల్లమడ కాల్వ ఆధునికీకరణకు భూమి త్వరగా సేకరించాలన్నారు. భారత తీర ప్రాంత భద్రత కేంద్రానికి భూమి కేటాయింపులు వేగంగా పూర్తి చేయాలన్నారు. ఆర్డీఓ ల పరిధిలో ప్రభుత్వ హిల్ పరంబోకు భూములను గుర్తించాలని ఆర్డీఒల ను ఆదేశించారు. ఈ సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ లో బాపట్ల, జనవరి చీరాల,రేపల్లె డి ఆర్ ఓలు, తహశీల్దార్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శోభాయ మానంగాచతుర్ముఖ శ్రీమహావిష్ణువు విగ్రహ ప్రతిష్ట ఉత్సవం

రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 05:
బాపట్ల మహర్షి ఆశ్రమ గోశాల్లో వైకుంఠ చతుర్ముఖ శ్రీ మహావిష్ణువు యొక్క విగ్రహ ప్రతిష్ట ఉత్సవం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పన్నాల రఘురామ శర్మ భారతీ దంపతులు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో బి. బాబు నాగేంద్ర లీలాపద్మలత దంపతులు, బి ఎస్ నారాయణభట్ ,మామిడి రాజశేఖర్ దంపతులు, నిభానపుడి జగన్నాధ రావు జానకి దేవి దంపతులు,శేషగిరి రావు ధర్మపత్ని పద్మావతి దంపతులు , పన్నాల ప్రసాద్ విజయ దంపతులు పన్నాల రమేష్ , వెంకట సోమరాజు , బొడ్డుపల్లి సూర్యనారాయణ శారద దంపతులు, శ్రీనివాసరావు ఉమాదేవి, లీలా దేవి శ్రీ సంపత్ గణపతి పరివార్ సభ్యులు, శ్రీరామ పారాయణ సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం పలు చట్టాలు సరళీకృతం




రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 05:
గ్రామీణ ప్రాంత ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం పలు చట్టాలను సరళీకృతం చేసిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. సోమవారం, స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో గ్రామపంచాయతీలలో గ్రామసభల నిర్వహణపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సోమవారం జిల్లాలోని 354 గ్రామపంచాయతీల యందు రెండు గ్రామ సభలు నిర్వహించడమైనదని ఆయన చెప్పారు. మొదటి గ్రామ సభలో వికసిత్ భారత్ ఉపాధి, జీవనోపాధి హామీ మిషన్ చట్టం, 2025 దేశంలోని గ్రామీణ కుటుంబాల కోసం తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ చట్టం కింద గ్రామీణ ప్రజలకు ఉపాధి హామీని 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచారని ఇది ఒక కీలకమైన మార్పుగా ఆయన చెప్పారు. ఈ చట్టంలో నిరుద్యోగ భృతి హక్కును సరళతరం చేశారని ఆయన చెప్పారు. కూలీలకు చెల్లించే వేతనాలలో ఆలస్యం జరిగినట్లయితే ప్రతి ఆలస్యమైన రోజుకు పరిహారం కూడా వేతనంతో పాటు చెల్లిస్తారని, దీనితో పారదర్శకత పెరిగి కూలీలకు పూర్తి హక్కు లభిస్తుందని ఆయన చెప్పారు. గ్రామస్థాయిలో ప్రణాళికల తయారీలో గ్రామ ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి అని ఆయన చెప్పారు. నీటి భద్రత సంరక్షణకు సంబంధించిన పనులు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి పనులు, జీవనోపాధి మెరుగుదల పనులు, వాతావరణ మార్పులు ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఎదుర్కొనే పనులు ఈ నాలుగు కేటగిరి కలిసి అభివృద్ధి, సాధికారత, సమన్వయం, స్థిర జీవనోపాదులకు పునాది వేస్తాయని ఆయన చెప్పారు. ఈ చట్టం కింద గ్రామస్థాయిలో చేపట్టే అన్ని పనులను భారత్ గ్రామపంచాయతీ ప్రణాళిక లలో నమోదు చేస్తారని, దీనితో చేసిన పనులు తిరిగి చేయటం తగ్గి శాఖల మధ్య సమన్వయం మెరుగవుతుందని, అవినీతిని అరికట్టవచ్చని ఆయన తెలిపారు. ఈ చట్టం ద్వారా వ్యవసాయం కూలీల సమన్వయం, పరిపాలన వ్యాయ పరిమితి పెంపు, సమాచారం పొందే మార్గం,ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎ కింద ప్రస్తుతం కొనసాగుతున్న అన్ని పనులు పూర్తయింతవరకు కొనసాగుతాయని, ఏ పని కూడా నిలుపుదల లేకుండా ప్రణాళిక ప్రకారం పూర్తవుతాయని, ఈ చట్టా అమల్లోకి వచ్చిన తర్వాత కొత్త పనులు ఈ చట్టం కింద ప్రారంభమై గ్రామాభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని, లబ్ధిదారులు 125 రోజుల ఉపాధితో పాటు పెరిగిన వేతన రెట్ల ప్రయోజనం పొందుతారని జిల్లా కలెక్టర్ చెప్పారు. స్వచ్ఛ క్రాంతి స్వచ్ఛ గ్రామపంచాయతీ 2026 కింద ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమానికి చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. గత నెల 26వ తేదీ నుండి ఈనెల 4వ తేదీ వరకు ప్రతిరోజు చెత్తకుప్పలను తొలగించి లెగిసి వ్యర్థాలు సహా అన్ని చెత్తకుప్పలను నాల్గవ తేదీ నాటికి పూర్తిగా తొలగించాలని అవసరమైన ఘన వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన శాస్త్రీయ విధానాలు, తడి పొడి వ్యర్థాల వేర్పాటు, బయో రెమిడీయేషన్, బయో మైనింగ్ మొదలైనవి అనుసరించవచ్చని, ఈ క్రమంలో స్వచ్ఛ క్రాంతి స్వచ్ఛ గ్రామపంచాయతీలు 2026 ముఖ్య లక్షణంగా ఈ కార్యక్రమాలను ఈనెల 10వ తేదీ వరకు పొడిగించినట్లు ఆయన తెలిపారు. గ్రామ పంచాయతీలలో వర్మి కంపోస్ట్ తయారీ ప్రక్రియ మొదలుపెట్టి వెంటనే వర్మి కంపోస్ట్ ప్రారంభించాలన్నారు. గ్రీన్ అంబాసిడర్లు మరియు గ్రీన్ గార్డులకు రేడియం జాట్లు సహా పి పి ఈ కిట్లను సరఫరా చేయాలన్నారు. గ్రామాలలోని రహదారుల అంచుల్లో ఉన్న పశు పేడ కుక్కలను తొలగించి పూర్తిగా శుభ్రం చేయాలని ఈ ప్రక్రియలో రైతులతో ఒప్పందం కుదుర్చుకొని ఎస్ డబ్ల్యూ పిసిలో తయారయ్యే వర్మి కంపోస్ట్ 50:50 నిష్పత్తిలో పంచుకునే విధంగా పశువుల పేడను వినియోగించవచ్చని ఆయన తెలిపారు. స్వామిత్వ మొదటి ఫేస్ నందు 202 రెవెన్యూ గ్రామాలు మరియు రెండవ పేస్ నందు 28 రెవెన్యూ గ్రామాలలో గ్రౌండ్ ట్రూథింగ్, వెట్రిజేషన్, డ్రాఫ్ట్ ఆర్ ఓ ఆర్, ఫైనల్ ఆర్ ఓ ఆర్, ప్రాపర్టీ కార్డ్స్ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. గ్రామపంచాయతీలలో ఇంటి పనులు మరియు పనేతర ఆదాయములు కేవలం స్వర్ణ పంచాయతీ పోర్టల్ ద్వారా వసూలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, పాల్గొన్నారు.

# చెరువు కట్టలపై కొబ్బరి మొక్కలు నాటాలి.... కలెక్టర్

రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 05:
ఉపాధి హామీ పనులలో భాగంగా చెరువు కట్టలు, రహదారుల వెంట విరివిగా మొక్కలు నాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. ఉపాధి హామీ పథకం అభివృద్ధి పనుల అమలు తీరుపై అనుబంధ శాఖల జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో సోమవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. చెరువు కట్టలపై ఖచ్చితంగా కొబ్బరి మొక్కలు నాటాలని కలెక్టర్ చెప్పారు. అధిక పోషకాలు, బహుళ ప్రయోజనాలున్న 23,599 మునగ మొక్కలను 95 ఎకరాలలో నాటించడం లక్ష్యంగా నిర్దేశించామన్నారు. కచ్చితంగా లక్ష్యలు చేరుకోవాలన్నారు. 541.69 ఎకరాలలో ఉద్యాన పంటలు వేయాలని లక్ష్యం కాగా, ప్రస్తుతం 387.49 ఎకరాలలోనే పంటల సాగయ్యాయన్నారు. మిగిలిన 154.2 ఎకరాలలో ఉద్యాన పంటలు సాగు త్వరగా పూర్తి చేయాలన్నారు. మరుగుదొడ్ల నుంచి వచ్చే మరుగునీరు భూమిలోకి పంపే గుంతలు, నీటి కుంటలు గ్రామాలలో 36,640 లక్ష్యం కాగా త్వరగా నిర్మించాలన్నారు. వర్మీ కంపోస్ట్ ఎరువుల తయారీ యూనిట్లు విరివిగా నిర్మించాలన్నారు. జల శక్తి అభియాన్ కింద చేపట్టిన పనులు త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంకుడు గుంతలు, మొక్కలు నాటడంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నిరుపేదలకు ఉపాధి చూపాలని ఆదేశించారు. కూలి పనుల గుర్తింపు, పనుల కేటాయింపులు వేగంగా చేయాలన్నారు. కూలి పనుల కేటాయింపులలో వేటపాలెం, నిజాంపట్నం మండలాలు 17.95 శాతమే పురోగతి ఉండడం ఏమిటని అధికారులను నిలదీశారు. లక్ష్యలను చేరుకోవాలని ఆదేశించారు. స్వర్ణాంధ్ర కే పి ఐ సి కార్యక్రమాలలో 50.47శాతమే వేమూరు మండలం, కొల్లూరులో 55 శాతమే పురోగతి సాధించడం ఏమిటని ప్రశ్నించారు. 453 గోకులాల షెడ్ ల నిర్మాణాలు లక్ష్యం కాగా, 310 గోకులాలు నిర్మించాలని మిగిలినవి త్వరగా పూర్తి చేయాలన్నారు. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కింద 12 భవనాలు నిర్మించాలని అధికారిక మంజూరు ఉత్తర్వులు వచ్చినప్పటికీ పనులలో పురోగతి లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. భవన నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలన్నారు. పంట కాల్వల వెంట సామాజిక వనాలు ఏర్పాటు చేయాలన్నారు. గృహ నిర్మాణాలకు 90 రోజుల పని దినాలు కచ్చితంగా కల్పించాలని కలెక్టర్ సూచించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలను లబ్ధిదారులు త్వరగా పూర్తిచేసుకునేలా చైతన్య పరచాలని కలెక్టర్ తెలిపారు. నిర్దేశించిన లక్ష్యలు చేరుకునేలా గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్లు నిరంతరం పర్యవేక్షంచాలన్నారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. యద్దనపూడి, వేమూరు మండలాలలో గృహ నిర్మాణాలు పురోగతి కనిపించడం లేదని, వేగంగా పూర్తయ్యేలా చూడాలన్నారు. గృహ నిర్మాణాలలో ఒక దశ నుంచి మరొక దశ కు వెళ్లేలా నిరంతరం పర్యవేక్షంచాలన్నారు. ఈ సమావేశంలో డ్వామా పిడి విజయలక్ష్మ, గృహ నిర్మాణ శాఖ పిడి వెంకటేశ్వర్లు, పశుసంవర్ధక శాఖ జెడి వేణుగోపాల్, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# డిప్యూటీ ఎంపిడివో గా పదోన్నతి పొందిన పల్నాటి శ్రీరాములు కి ఘన సత్కారం

రాయల్ జర్నలిజం (బాపట్ల), జనవరి 05 బాపట్ల మండలం ఈస్ట్ బాపట్ల గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి గా పనిచేస్తూ డిప్యూటీ ఎంపిడివో గా పదోన్నతి పొంది బాపట్ల మండల స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు అధికారిగా నియమితులైన పల్నాటి శ్రీరాములుని సోమవారం ఈస్ట్ బాపట్ల గ్రామ పంచాయతీ లోని నందిరాజుతోట స్వర్ణ గ్రామ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కల్లు గీత కార్పోరేషన్ మాజీ చైర్మన్ తాతా జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ ఈస్ట్ బాపట్ల పంచాయతీలో సొంత ఆదాయ వనరులు పెంపుదలకు కృషి చేసి ప్రజలకు ప్రభుత్వ సంక్షమ పథకాలు అమలు చేయడంలో నిజాయితీగా, అంకిత భావంతో పని చేసిన పల్నాటి శ్రీరాములు అభినందనీయుడని చెప్పారు. నందిరాజుతోట, హైదర్ పేట నందు ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిరంతరం పర్యవేక్షం చడం, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సమర్ధవంతంగా నిర్వహిస్తూ ఘన,ద్రవ వ్యర్థాల తొలగింపు, వర్మీ కంపోస్టు తయారీ, ఇంటి పన్నులు



నూరుశాతం వసూలు , రోడ్ల మరమ్మతులు, విద్యుత్ సౌకర్యం తదితర గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో శ్రీరాములు చురుకైన పాత్ర పోషించారని జయప్రకాష్ నారాయణ కొనియాడారు. డ్వామా ఎపిడి శివన్నారాయణ మాట్లాడుతూ సామాజిక స్పృహ కల్గిన వ్యక్తి గా, అంబేద్కర్ మార్గంలో నడుస్తూ గ్రామ స్థాయిలో నిరుపేదలకు చిరస్మరణీయమైన సేవలు అందించిన ఘనత శ్రీరాములు కి దక్కుతుందని అన్నారు. యంపిడీవో బాబురావు మాట్లాడుతూ అన్ని రకాల ప్రభుత్వ సర్వేలు, సూపర్ సిక్స్ పథకాలు అమలు, గ్రామ సచివాలయంలో ఆధార్ సేవలుతో పాటు గ్రామ ప్రజలు తో ప్రేమాస్ప దంగా మెలుగుతూ అందరి ఆదరాభిమానాలను శ్రీరాములు చూరగొన్నారని, ఇప్పుడు స్వర్ణ గ్రామ డిప్యూటీ ఎంపిడివో గా తన సేవలను మరింత విస్తృతంగా, సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. గ్రామ పెద్దలు, అధికారులు, గ్రామ సచివాలయం ఉద్యోగులు, అంగన్ వాడీ, ఆశా కార్యకర్తలు పంచాయతీ సిబ్బంది శ్రీరాములు కి నూతన వస్త్రాలు బహూకరించి శాలువా, పూలమాలలు,పుష్ప గుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ బాపట్ల పంచాయతీ కార్యదర్శి వి. శీనయ్య,సంగం డెయిరీ డైరెక్టర్ మరీదు వెంకటేశ్వర్లు, తెలుగు దేశం పార్టీ బాపట్ల మండల ప్రధాన కార్యదర్శి కందుల బాలకోటేశ్వరరావు, జర్నలిస్టు సముద్రం శ్రీనివాస్, అద్దంకి శ్రీనివాసరావు,బొలగాని శ్రీనివాసులు ,చలమయ్య, కరి మీరయ్య,నక్కా జయశీలరావు, పీటా రవీంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# గ్రామాల సమగ్రాభివృద్ధికి నిరంతర కృషి: ఎమ్మెల్యే పంతం నానాజీ

కాకినాడ(
కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి సాధించే దిశగా తనవంతు కృషి చేస్తానని రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ స్పష్టం చేశారు. సోమవారం చీడిగ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, గ్రామపంచాయతీ వ్యవస్థ ప్రజాస్వామ్యానికి పునాది అని, గ్రామసభలో తీసుకునే తీర్మానాలు గ్రామాభివృద్ధికి దిశానిర్దేశకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రజల అవసరాలు, సమస్యలు నేరుగా చర్చించి, అధికారికంగా తీర్మానాల రూపంలో నమోదు చేయడం గ్రామసభ యొక్క ఔన్నత్యమని అన్నారు.గ్రామపంచాయతీలకు ఉన్న విశేష అధికారాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. తాగునీరు, పారిశుధ్యం, అంతర్గత రహదారులు, వీధి దీపాలు, పేదల గృహాలు, ఉపాధి హామీ పనులు, సంక్షమ పథకాల అమలు వంటి అంశాలపై గ్రామసభలో తీసుకునే తీర్మానాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో తీసుకునే నిర్ణయాలే నిజమైన అభివృద్ధికి మార్గమని స్పష్టం చేశారు.గ్రామానికి సంబంధించి సుమారు 20.కోట్ల మేర నిధులు వెచ్చించి చీడీగ ప్రగతి కి కృషి చేసినట్లు తెలిపారు. రానున్న మూడేళ్ల లో మరింత సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.గ్రామసభలో ప్రజలు చేసిన సూచనలు, వినతులను తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. చీడిగ గ్రామాన్ని అభివృద్ధిలో ముందుండేలా చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానన్నారు. ఈ గ్రామ సభలో గ్రామ కార్యదర్శి ముత్యాల వర లక్ష్మ, అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువతతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొనగా. గ్రామాభివృద్ధికి సంబంధించి పలు కీలక తీర్మానాలు ఈ గ్రామసభలో ఆమోదం పొందాయి. ఈ కార్యక్రమం లో డ్వామా పి డి అడపా వెంకట లక్ష్మ, ఎమ్ పి డి వో పి. సతీష్, డిప్యూటీ ఎమ్ పి డి వోలు ఎమ్. రామాంజనేయులు,, బ్రహ్మజీ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ. ఈ మారుతి రావు, హౌసింగ్ ఏ ఈ నాగభూషణం, అగ్రికల్చర్ ఏ.వో సత్య నారాయణ, జీ రామ్ జీ ఏ. పి వో గణేష్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బుర్ర అనుబాబు, ఎమ్ పి పి నందిపాటి అనంతలక్ష్మ త్రిమూర్తులు, , కూటమి నాయకులు నురుకుర్తి వెంకటేశ్వరరావు, పెం శ్రీనివాస్ బాబా, డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరావు, పితాని లీలా, స్థానిక నాయకులు పితాని అప్పన్న,గవర శ్రీరాములు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన రంగంపై సమగ్ర సమీక్ష



అమరావతి, జనవరి 5: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం విజయవాడ క్యాంప్ కార్యాలయంలో ఉద్యాన శాఖ డైరెక్టర్ డాక్టర్ కే. శ్రీనివాసులు, సీనియర్ ఆఫీసర్లు ఎం. వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏపీఎంఐపి సీబీ హరినాథ్ రెడ్డి, అడిషనల్ డైరెక్టర్ (ఎంఐ) డిహెచ్ అశోక్ కుమార్, జాయింట్ డైరెక్టర్ (ఆయిల్ పామ్) లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు. మామిడి పూత, పిందె దశలో తెగుళ్ల నివారణకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, కోకోతో పాటు అన్ని పంటల ధరలపై ముందస్తు అంచనాలు సేకరించి ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. రాబోయే మిరప సదస్సులో రైతులు మరియు భాగస్వాములతో కలిసి సాగు పద్ధతులు, రేట్లు, నాణ్యత ప్రమాణాలపై విస్తృత చర్చలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే డ్రిప్ ఇరిగేషన్, తుంపర్ సేద్య పరికరాలు కోరిన ప్రతి రైతుకు అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు మైక్రో ఇరిగేషన్‌లోని కొత్త విధానాలు, ముఖ్యంగా రైన్‌పోర్ట్, ఆటోమేషన్ విధానాలపై అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రధాన పంటలన్నింటికీ పంటలవారీ ప్రణాళికలు, రేట్ల ముందస్తు అంచనాలను సిద్ధంగా ఉంచుకొని ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# ఉపాధి నమోదు అవగాహన కార్యక్రమం





స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో ఈరోజు జాతీయ కెరీర్ సేవలు (ఔఅూ) ఒ ఉపాధి నమోదు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మోడల్ కెరియర్ సెంటర్ / జిల్లా ఉపాధి అధికారి ముఖ్య అతిథులుగా వై. సత్య బ్రహ్మం గారు, శాక జయరాజు గారు- యంగ్ ప్రొఫెషనల్ (ఔఅూ) హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఔఅూ పోర్టల్ ద్వారా ఉపాధి నమోదు విధానం, ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలవుతున్న ఉచిత స్కిల్ శిక్షణ కార్యక్రమాలు, భవిష్యత్ ఉద్యోగావకాశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. స్కిల్ కాలేజ్ ద్వారా యువత నైపుణ్యాలను పెంపొందించుకొని ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవచ్చని వక్తలు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని కళాశాల ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ పేర్కొన్నారు. కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ శ్రీ ఎల్.ఆర్.కె.ప్రసాద్, కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ శ్రీ కె.ఎస్.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి బి.ఎస్.ఎస్.పద్మజలు, మరియు కెరీర్ గైడెన్స్ అండ్‌ప్లేస్ మెంట్ సెల్ కమిటీ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామపంచాయతీ: గోపు సత్యనారాయణ

మచిలీపట్నం :మచిలీపట్నం మండలం కానూరు గ్రామపంచాయతీలో వికసిత్ భారత్ గ్యారెంటీ పర్ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామపంచాయతీ యొక్క గ్రామసభను నిర్వహించారు. ఈ సభలో కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ , ఇటీవల గ్రామీణ ఉపాధి హామీ పథకం యొక్క పేరు మార్పు గురించి అలాగే స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామపంచాయతీ యొక్క ఆవశ్యకత గురించి చాలా విపులంగా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి శ్రీహరి, విఆర్ఓ సుబ్బయ్య దాసు, సచివాలయ సిబ్బంది, ఇతర గ్రామ పెద్దలు, పీత రాము, దివి మహేష్, చెక్క ఏడుకొండలు, బొలిశెట్టి నాని, వీరా చిన్నా ,డ్వాక్రా సంఘం బుక్ కీపర్లు అంగన్ వాడి కార్యకర్తలు, ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ 2.0 ద్వారా గ్రామీణ అభివృద్ధి



జగ్గయ్యపేట
గౌరవరం గ్రామంలో రూ.61 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు,సీసీ రోడ్లు, గోకులం షెడ్డుల ప్రారంభం ఉ నూతన రోడ్లకు శంకుస్థాపన.రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట మండలం గౌరవరం గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్,శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.16 లక్షల వ్యయంతో నిర్మించిన గోకులం షెడ్డులను, అలాగే రూ.30 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను రఘురామ్ , తాతయ్య రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. అనంతరం రూ.15 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ గౌరవరం గ్రామంలో మొత్తంగా రూ.61 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు గ్రామ మౌలిక వసతులను మరింత బలోపేతం చేయనున్నాయని, గ్రామ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో పనిచేస్తోంది. గతంలో నిర్లక్ష్యం చేయబడిన గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి, మౌలిక వసతులు, సంక్షమ కార్యక్రమాలను ప్రజల గడపదాకా తీసుకెళ్లే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి అనే భావనతో పల్లె పండుగ 2.0 వంటి కార్యక్రమాలను అమలు చేస్తూ, గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీటి వసతులు, పారిశుద్ధ్య పనులు విస్తృతంగా చేపడుతున్నాం. పశుపోషణను ప్రోత్సహించేందుకు గోకులం షెడ్డుల నిర్మాణం, రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన జరుగుతోంది. పేదలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను సమర్థవంతంగా అమలు చేస్తూ, గ్రామీణ ప్రజలకు స్థిరమైన ఆదాయ మార్గాలు కల్పిస్తున్నాం. రైతుల సంక్షమానికి పెద్దపీట వేస్తూ సాగునీటి వనరుల అభివృద్ధి, వ్యవసాయ రంగానికి అవసరమైన మద్దతు చర్యలు తీసుకుంటున్నాం. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసి, వారికి రుణాలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. విద్య, వైద్య రంగాల్లో కూడా గణనీయమైన మార్పులు తీసుకువచ్చి, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల్లో మౌలిక వసతులు మెరుగుపరుస్తున్నాం. పట్టణాలకే కాకుండా గ్రామాలను కూడా సమానంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, సంక్షమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా పారదర్శక పరిపాలన అందిస్తున్నాం. రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చెందిన, సంక్షమంతో నిండిన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ప్రజల ఆశీర్వాదాలతో ఈ ప్రయాణం కొనసాగుతుందని" పెద్దలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి. నితిన్ ,జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఒ గౌరవరం సొసైటీ చైర్మన్ కట్టా వెంకట నరసింహారావు, గ్రామ సర్పంచ్ ముత్తవరపు పావని వెంకటేష్, మార్కెట్ యార్డు చైర్మన్ మల్లెల సీతమ్మ, ఏపీవో రామకృష్ణ,శేషగిరి, మహేష్, బుచ్చిబాబు, సయ్యద్ జాన్బాషా, కొప్పుల నాగేశ్వరరావు, కుక్కల జగదీష్, కొప్పుల రాము, బాజినీడి ధనమూర్తి, కోట వీర రాఘవయ్య, కొమ్మినేని వెంకటరావు, పటాన్ మహమ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# వీబీ- జీ రామ్ జీ పథకంపై గ్రామ సభలో అవగాహన....



కంచికచర్ల జనవరి05 వికసిత్ భారత్- గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్)' ('వీబీ- జీ రామ్ జీ') తో ఉపాధికి మరింత గ్యారంటీ లభిస్తుందని కంచికచర్ల మండలం పేరకలపాడు గ్రామ సర్పంచ్ మన్నే సాత్విక పేర్కొన్నారు. పేరకలపాడులో వీబీ- జీ రామ్ జీ పథకంపై సోమవారం గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా సాత్విక మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పనిచేయటానికి సిద్ధంగా ఉన్న కూలీలకు ఈ చట్టం సంవత్సరంలో 125 రోజులు ఉపాధికి హామీ ఇస్తుందన్నారు. శక్తివంతమైన నిరుద్యోగ భృతి ఏర్పాటు, నిర్ణీత సమయంలో చెల్లింపులు, ఆలస్యానికి పరిహారం ఇవ్వటం పథకం లక్ష్యమన్నారు. ఈ పథకంపై గ్రామ పంచాయతీ పర్యవేక్షణ అధికారాలను విస్తృతం చేయటంతో పాటు జీపీఎస్, మొబైల్ ఆధారిత పర్యవేక్షణ ఉంటుందన్నారు. తద్వారా పథకం అమలులో పారదర్శకత ఉంటుందన్నారు. ఈ పథకాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ నక్క నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# అచ్చయ్య వారి పాలెం గ్రామంలో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి



పెడన రూరల్ మండలం
జింజెరు అచ్చయ్య వారి పాలెం పంచాయతీలో 40 లక్షల నిధులతో ప్రజల దాహార్తిని తీర్చే ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి సోమవారం రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు, బీజేపీ జాతీయ నాయకురాలు దగ్గుపాటి పురందేశ్వరి, స్థానిక శాసన సభ్యులు కాగిత కృష్ణా ప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. బీజేపీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం శిలపలకం ఆవిష్కరణ చేసి, భూమి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆవిడా మాట్లాడుతూ కేంద్రం లో, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తుంది అని అందువల్లనే రాష్ట్రంలో అభివృద్ధి పనులు చాలా వేగంగా జరుగుతున్నాయి అని అన్నారు. మళ్ళీ ప్రజలు కూటమి ప్రభుత్వం ను ప్రధాని నరేంద్ర మోడీ నీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను ఆశీర్వాదించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా కాగిత కృష్ణా ప్రసాద్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షమం రెండు రెండు కళ్ళుగా మహా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సి కమిషన్ చైర్మన్ జువహర్, కైకలూరు శాసన సభ్యులు కామినేని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మట్టా ప్రసాద్, టీడీపీ రాష్ట్ర నాయకులు కొనకాళ్ళ బుల్లయ్య, పెడన జనసేన ఇంచార్జ్ పంచకర్ల సురేష్, జడ్పీటీసీ అర్జా వెంకట నగేష్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ అంగర రంగనాథ్, పెడన నియోజకవర్గం మహా కూటమి నాయకులు పరసా శశి, శిరం ప్రసాద్, మురాల పణి, పంతం గజేంద్ర, బొర్రా కాశీ, జల్లూరి కిరణ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు, సీఐ నాగేంద్ర ప్రసాద్, పెడన ఎస్ ఐ సత్యనారాయణ పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశారు....

# వెనుకబడిన మండలాల అభివృద్ధికి సహకరించాలి - ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

**నెల్లూరు,**
వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపాలని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లను కోరారు. సోమవారం నెల్లూరులో కలెక్టర్‌ను నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు బీదా రవిచంద్ర గారితో కలిసి వెంకటగిరి నియోజకవర్గానికి సంబంధించిన కీలక అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల పరిపాలనాపునర్విభజనలో భాగంగా వెంకటగిరి నియోజకవర్గంలోని కలువాయి, రాపూరు, సైదాపురం మండలాలు నెల్లూరు జిల్లాలో కలవడంతో, ఈ మండలాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ కోరారు. దీర్ఘకాలంగా వెనుకబడ్డ ఈ ప్రాంతాలకు మౌలిక వసతులు, ప్రభుత్వ సేవలు సమర్థంగా చేరేలా జిల్లా యంత్రాంగం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రాపూరు, సైదాపురం, కలువాయి మండలాల్లో రహదారుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల మధ్య రవాణా, వ్యవసాయ ఉత్పత్తుల తరలింపులో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. కనీసం తాత్కాలిక మరమ్మతులు అయినా వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగించేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. వెనుకబడిన మండలాల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేయగా, కలెక్టర్ హిమాన్షు శుక్ల సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ప్రజలకు సంబంధించిన సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు రామకృష్ణ మీడియాకు తెలిపారు



# తిరుమలలో ఎన్నాళ్లకెన్నాళ్లకు.. ఒక్కరోజులోనే రికార్డ్ బ్రేక్..



అమరావతి : తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలు జోరుగా సాగుతున్నాయి. భక్తుల రద్దీని బట్టి టీటీడీ అన్ని రకాల దర్శనాలకు ఏర్పాట్లు చేస్తోంది. శనివారం ఒక్కరోజే 88 వేల మందికి పైగా శ్రీవారిని దర్శించుకున్నారు. ఎఐ టెక్నాలజీతో దర్శన సమయం తగ్గించి, 12 గంటల్లోపే దర్శనం కల్పిస్తున్నారు. జనవరి 8 వరకు ఇదే పద్ధతిలో దర్శనాలు కొనసాగుతాయి. ఆదివారం ప్రణయ కలహోత్సవం వేడుకగా జరిగింది. తిరుమలలో శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాలు కొనసాగుతున్నాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, టీటీడీ అధికారులు అన్ని రకాల దర్శనాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. సర్వదర్శనంతో పాటు, రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనం, శ్రీవాణి, వీఐపీలకు బ్రేక్ దర్శనాలు కల్పిస్తున్నారు. శనివారం ఒక్కరోజే వైకుంఠ ద్వారం ద్వారా 88,662 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోవడం విశేషం. హుండీ ద్వారా భారీగా ఆదాయం వచ్చిందని, రూ. 5.05 కోట్లు సమకూరిందని అధికారులు తెలిపారు. అలాగే, 24,417 మంది భక్తులు తమ మొక్కులను తీర్చుకుంటూ తలనీలాలు సమర్పించారు. ఆదివారం సాయంత్రం నాటికి కూడా 50 వేల మందికి పైగా భక్తులు దర్శనం చేసుకున్నారు. భక్తుల సౌకర్యార్థం, టీటీడీ అధికారులు రద్దీని అంచనా వేస్తూ, అందుకు తగ్గట్టుగా చర్యలు తీసుకుంటున్నారు. సర్వదర్శనం చేసుకునే భక్తులకు కూడా త్వరగా దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రత్యేక ప్రవేశ దర్శనం, శ్రీవాణి, వీఐపీ దర్శనాలకు పరిమిత సంఖ్యలో భక్తులకు అవకాశం కల్పిస్తున్నారు. ఎఐ సాంకేతికతను ఉపయోగించడం ద్వారా, సర్వదర్శనం చేసుకునే భక్తులకు కూడా దర్శన సమయాన్ని తగ్గించగలిగారు. క్యూలైన్‌లో ప్రవేశించిన 12 గంటల్లోపే దర్శనం కల్పించడం అనేది భక్తులకు ఎంతో సౌకర్యవంతంగా మారింది. ఈ నెల 8వ తేదీ వరకు ఇదే పద్ధతిలో భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించడానికి అధికారులు సమష్టిగా కృషి చేస్తున్నారని అడిషనల్ ఈవో వెంకయ్యచౌదరి తెలిపారు. తిరుమల శ్రీవారి ఆలయంలో ఆదివారం సాయంత్రం ప్రణయ కలహోత్సవం వేడుకగా జరిగింది. ప్రతి సంవత్సరం వైకుంఠ ఏకాదశికి సరిగ్గా ఆరో రోజు, అధ్యయనోత్సవంలో 17వ రోజు తిరుమలలో ప్రణయ కలహోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా సాయంత్రం 4 గంటలకు శ్రీ మలయప్పస్వామివారు పల్లకి ఎక్కి మహాప్రదక్షిణ మార్గంలో స్వామి పుష్కరిణి వద్దకు వచ్చారు. ఇంతలో అమ్మవార్లు చెరొక పల్లకిపై అప్రదక్షిణంగా స్వామివారికి ఎదురుగా వచ్చి నిలుచున్నారు. పురాణ పఠనం జరుగుతుండగా అమ్మవార్ల తరఫున జియ్యంగార్లు పూలచెండ్లను స్వామివారిపై మూడుసార్లు విసిరి వేసారు. స్వామివారు బెదిరినట్లుగా నటించి తానేమి తప్పు చేయలేదని అమ్మవార్లను ప్రాధేయపడతారు. అనంతరం అమ్మవార్లు శాంతించి స్వామివారికి ఇరువైపులా చేరి కర్పూరహారతులు అందుకుని ఆలయానికి చేరుకున్నారు. ఆ తరువాత ఆస్థానం నిర్వహించారు. ఈ ఉత్సవంలో శ్రీ నమ్మాళ్వార్ రచించిన ఆళ్వార్ దివ్య ప్రబంధంలోని పాసురాలను నిందాస్తుతి శైలిలో అర్చకులు పారాయణం చేయడం ప్రత్యేకత. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు. ప్రణయ కలహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి తెలిపారు. మరోవైపు ఆరో రోజు వైకుంఠ ద్వార దర్శనాలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయని చెప్పారు. 'ముఖ్యంగా ఐదోరోజు శనివారం అత్యధికంగా దాదాపు 89 వేల మందికి దర్శనం కల్పించాము. ఇందులో సర్వ దర్శనానికి విచ్చేసిన సామాన్య భక్తులకు ఏఐ టెక్నాలజీ సాయంతో క్యూలైన్లలోకి ప్రవేశించిన 12 గంటల్లోపే దర్శనం చేయించాము. అన్ని విభాగాలు సమన్వయంతో పని చేస్తూ ఎప్పటికప్పుడు క్యూలైన్ల నిర్వహణను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ భక్తులు వేచి ఉండే సమయాన్ని తగ్గించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు. జనవరి 8వ తేది వరకు ఇదేవిధంగా భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించేందుకు అధికారులందరూ సమిష్టి కృషి చేస్తున్నాము' అని తెలిపారు.

# టెక్నాలజీ వాడకంలో తెలంగాణ టాప్..

హైదరాబాద్: టెక్నాలజీ వినియోగంలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తోంది. తాజా నివేదికల ప్రకారం.. రాష్ట్రంలోని పట్టణ గృహాల్లో 19 శాతం మందికి సొంతంగా ల్యాప్‌టాప్‌లు ఉన్నాయి. పదేళ్ల క్రితం ఇది కేవలం 10 శాతమే ఉండగా.. ఇప్పుడు రెట్టింపు కావడం విశేషం. పొరుగున ఉన్న కర్ణాటక కంటే ల్యాప్‌టాప్‌ల కొనుగోలులో తెలంగాణ 9 శాతం అధిక వృద్ధిని సాధించింది. కేవలం గ్యాడ్జెట్స్ మాత్రమే కాకుండా.. ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్లు వంటి గృహోపకరణాల కొనుగోలులోనూ తెలంగాణ దేశంలో రెండో స్థానంలో ఉంది. ఇక్కడి పట్టణవాసి సగటున నెలకు 1,022 రూపాయలు వీటిపై ఖర్చు చేస్తున్నారు. తెలంగాణ ప్రజల జీవనశైలిలో భారీ మార్పులు వస్తున్నాయి. ముఖ్యంగా టెక్నాలజీ వాడటంలో మన రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తోంది. ఇక్కడ పట్టణ ప్రాంతాల్లో నివసించే వారిలో దాదాపు 19 శాతం మంది సొంతంగా ల్యాప్‌టాప్‌లను కలిగి ఉన్నారు. పదేళ్ల క్రితం ఇది కేవలం 10 శాతంగా మాత్రమే ఉండేది. అంటే దశాబ్ద కాలంలో ఇది రెట్టింపు అయిందన్నమాట. ప్రధాని ఆర్థిక సలహా మండలి విడుదల చేసిన నివేదికలో ఈ ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. సాధారణంగా ఐటీ హబ్ అనగానే అందరికీ కర్ణాటక గుర్తుకు వస్తుంది. కానీ.. ల్యాప్‌టాప్‌ల కొనుగోలులో తెలంగాణ ఆ రాష్ట్రాన్ని కూడా దాటేసింది. గడిచిన పదేళ్లలో కర్ణాటకలో ల్యాప్‌టాప్‌ల వాడకం కేవలం 2 నుంచి 3 శాతం మాత్రమే పెరగగా.. తెలంగాణలో మాత్రం అది 9 శాతం వృద్ధిని నమోదు చేసింది. చదువుకునే విద్యార్థులు, ఆఫీసు పనుల కోసం యువత ఎక్కువగా వీటిని కొనుగోలు చేయడమే ఇందుకు ప్రధాన కారణం. విద్యాపరమైన, వృత్తిపరమైన అవసరాల కోసం ఇక్కడి వారు ల్యాప్‌టాప్‌లకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. కేవలం టెక్నాలజీ మాత్రమే కాదు.. ఇంటికి అవసరమైన ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషీన్లు, సోఫాలు వంటి వస్తువుల (డ్యూరబుల్ గూడ్స్) కొనుగోలులో కూడా తెలంగాణ రెండో స్థానంలో ఉంది. ఈ తరహా వస్తువుల కోసం ఒక సగటు తెలంగాణ పట్టణవాసి నెలకు 1,022 రూపాయలు ఖర్చు చేస్తున్నాడు. ఈ విషయంలో మహారాష్ట్ర (రూ. 1,191) మొదటి స్థానంలో ఉండగా.. తెలంగాణ గట్టి పోటీ ఇస్తోంది. ఎక్కువ కాలం ఉపయోగపడే వస్తువుల మీద పెట్టుబడి పెట్టడం అనేది ఇక్కడి ప్రజల పెరిగిన కొనుగోలు శక్తిని సూచిస్తోంది. దేశవ్యాప్తంగా దాదాపు అందరికీ మొబైల్ ఫోన్లు అందుబాటులోకి వచ్చాయి. అయితే .. పట్టణ ప్రాంతాల్లో మొబైల్ ఫోన్లు ఉన్న ఇళ్ల శాతం తెలంగాణలో 86 శాతంగా ఉంది. ఇది జాతీయ స్థాయిలో తక్కువగా ఉన్నప్పటికీ.. ల్యాప్‌టాప్ వంటి పెద్ద పరికరాల వాడకంలో మాత్రం మనం ముందుండటం విశేషం. ఒకప్పుడు పట్టణాల్లో మాత్రమే కనిపించే టెక్నాలజీ, ఇప్పుడు గ్రామాలకు కూడా పాకుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో కూడా మొబైల్ ఫోన్ల వాడకం విపరీతంగా పెరిగింది. కానీ.. ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్లు మాత్రం ఇంకా పట్టణ ప్రాంతాలకే పరిమితం అవుతున్నాయి. వీటికి ప్రత్యేకమైన నైపుణ్యం కావాల్సి ఉండటం.. ధర ఎక్కువగా ఉండటంతో గ్రామాల్లో వీటి వృద్ధి నెమ్మదిగా ఉంది. ఏదేమైనా.. ఆధునిక వస్తువులను కొనుగోలు చేస్తూ మెరుగైన జీవన ప్రమాణాలను అందుకోవడంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది.

# కేజీబీవీలో ఉద్యోగాలు.. వెంటనే దరఖాస్తు చేస్కోండి, మరో వారం మాత్రమే ఛాన్స్

అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (ఐఉఃఎబ)




అమరావతి :1,095 నాన్-టీచింగ్, పార్ట్-టైమ్ టీచింగ్ పోస్టులకు మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. చిత్తూరు జిల్లాలో 34 ఖాళీలున్నాయి. ఈ నెల 11 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హులైన మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తున్నారు. టెట్ పరీక్ష నుంచి ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని ఏపీ రాష్ట్రోపాధ్యాయ సంఘం కోరింది. ఆంధ్రప్రదేశ్‌లో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (ఐఉఃఎబ) ఖాళీగా ఉన్న నాన్-టీచింగ్, పార్ట్-టైమ్ టీచింగ్ పోస్టుల భర్తీకి మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సమగ్ర శిక్ష, పాఠశాల విద్యా శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. మొత్తం 1,095 ఖాళీలు ఉన్నాయి. వీటిలో 352 టైప్-ఎఎఎ ఐఉఃఎబ, 210 టైప్-ఎఎ ఐఉఃఎబ లో ఈ ఖాళీలను భర్తీ చేస్తారు. జిల్లా స్థాయిలో వాక్-ఇన్ ఇంటర్వ్యూల ద్వారా ఈ నియామకాలు జరుగుతాయి. కేటగిరి 3లో ఏఎన్ఎం, స్కావెంజర్ , అసిస్టెంట్ కుక్, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్, నైట్ వాచ్‌మెన్, హెడ్ కుక్, స్వీపర్ పోస్టులు ఉన్నాయి. కేటగిరీ 4లో వార్డెన్, పార్ట్‌టైమ్ టీచర్, చౌకీదార్, హెడ్ కుక్ , అసిస్టెంట్ కుక్ పోస్టులు ఉన్నాయి. ఈ నెల 11 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.. దరఖాస్తుల్ని ఆయా జిల్లాల్లో సమగ్రశిక్ష కార్యాలయంలో అందజేయాలి.

చిత్తూరు జిల్లాలో నోటిఫికేషన్ వివరాలు

చిత్తూరు జిల్లాలోని ఎనిమిది కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) ఉద్యోగాలు భర్తీ చేయనున్నారు. సమగ్రశిక్ష ఆధ్వర్యంలో నడుస్తున్న కేజీబీవీల్లో 34 నాన్-టీచింగ్ ఉద్యోగాలను అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయనున్నారు. ఆసక్తిగల మహిళా అభ్యర్థులు ఈ నెల 11వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సమగ్రశిక్ష ఏపీసీ వెంకటరమణ సూచించారు. కేటగిరీ 3లో 22, కేటగిరీ 4లో 12 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కేటగిరీ 3 కింద ఏఎన్ఎం (6), స్కావెంజర్ (4), అసిస్టెంట్ కుక్ (5), కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్ (3), నైట్ వాచ్‌మెన్ (2), హెడ్ కుక్ (1), స్వీపర్ (1) పోస్టులు ఉన్నాయి. కేటగిరీ 4లో వార్డెన్ (3), పార్ట్‌టైమ్ టీచర్ (3), చౌకీదార్ (2), హెడ్ కుక్ (2), అసిస్టెంట్ కుక్ (2) పోస్టులు భర్తీ చేయనున్నారు. ఈ ఉద్యోగాలకు 18 నుంచి 45 ఏళ్ల మధ్య వయసున్న మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఐదేళ్లు, దివ్యాంగులకు ఏడేళ్ల వయోపరిమితిలో సడలింపు ఉంది. ఈ నెల 11వ తేదీలోపు పూర్తి చేసిన దరఖాస్తులను జిల్లా సమగ్రశిక్ష కార్యాలయంలో అందజేయాలని ఏపీసీ తెలిపారు. అర్హత ఉన్నవాళ్లు దరఖాస్తు చేసుకోవాలని కోరుతున్నారు. అంతేకాదు ఏపీ ప్రభుత్వం ప్రభుత్వ హాస్టల్స్, కేజీబీవీలో మినరల్ వాటర్ ప్లాంట్‌లు ఏర్పాటు చేస్తు?న సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా అన్ని హాస్టల్స్‌లో వీటిని ఏర్పాటు చేయనున్నరు.. సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

టెట్‌పై రిక్వెస్ట్

టెట్ పరీక్ష నుంచి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం కోరింది. దీనికోసం వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో చట్టంలో మార్పులు చేయాలని రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరిగిన ఏఐఎస్‌టీఎఫ్ జాతీయ కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.రఘునాథరెడ్డి, ఎల్.సాయిశ్రీనివాస్ తెలిపారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని, పార్లమెంట్‌లో చట్టం తీసుకురావాలని వారు కోరుతున్నారు. టీచర్ల అనుభవాన్ని, అర్హతను పరిగణనలోకి తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# చికెన్ ప్రియులకు బ్యాడ్‌న్యూస్.. కేజీ ఎంతో తెలుసా.. ధర పెరగడానికి కారణాలివే!



అమరావతి : ఏపీలో చికెన్ ధరలు కొత్త సంవత్సరంలోనే ఆకాశాన్ని అంటుతున్నాయి. గత మూడు నెలలుగా రూ. 260 ఉన్న బ్రాయిలర్ మాంసం ధర, రెండు వారాల్లోనే రూ. 300కు చేరింది. దాణా, రవాణా ఖర్చులు పెరగడం, సంక్రాంతి పండుగ సమీపిస్తుండటంతో కోళ్ల ఉత్పత్తి తగ్గడం వంటి కారణాలతో ధరలు విపరీతంగా పెరిగాయి. దీంతో సామాన్యులు చికెన్ కొనాలంటేనే ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కోడిగుడ్డు ధరలు కూడా పెరిగాయి. ఏపీలో చికెన్ ధర కొండెక్కి కూర్చుంది.. న్యూ ఇయర్ నూతన ప్రారంభంలోనే కోడి మాంసం ధరలు విపరీతంగా పెరిగాయి. గత మూడు నెలలుగా కిలో రూ. 260 వద్ద ఉన్న బ్రాయిలర్ మాంసం ధర.. కేవలం రెండు వారాల్లోనే ఏకంగా రూ. 300కు పెరిగి. ఇప్పటికే గుడ్ల ధరలు పెరిగి జనాల జేబులకు చిల్లు పెడుతుండగా.. ఇప్పుడు చికెన్ ధరలు కూడా ఆకాశాన్ని తాకాయి. సామాన్యులు చికెన్ కొనుగోలు చేయాలన్నా ఆలోచించాల్సి వస్తోంది. ప్రస్తుతం బ్రాయిలర్ మాంసం కిలో రూ. 300కు చేరగా.. లైవ్ కోడి ధర రూ. 170కు పెరిగింది. ఫారం కోడి మాంసం కిలో రూ. 180, బండ కోడి మాంసం రూ. 280 పలుకుతోంది. కోడి మాంసం ధరలు అనూహ్యంగా పెరగడంతో జనాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ధరల పెరుగుదల సాధారణ ప్రజలకు కోడి మాంసం అందుబాటులో లేకుండా చేస్తోంది. పండుగలు, ప్రత్యేక సందర్భాలలో కోడి మాంసం కొనుగోలు చేయడం కష్టతరంగా మారింది. ఈ ధరల పెరుగుదలకు పలు కారణాలున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. కోళ్ల ఫారాల్లో దాణా ఖర్చులు పెరగడం, రవాణా ఛార్జీలు అధికమవడం వంటివి ధరల పెరుగుదలకు కారణం అంటున్నారు. సంక్రాంతి పండుగ సమీపిస్తుండటం, కోళ్ల ఉత్పత్తి తగ్గడమే దీనికి ప్రధాన కారణాలని వ్యాపారులు అంటున్నారు. అంతేకాదు పౌల్ట్రీ యజమానులు కోళ్లకు వ్యాధులు రావడంతో పెంపకం తగ్గించేశారని చెబుతున్నారు. రాబోయే రోజుల్లో కూడా ధరలు తగ్గే అవకాశాలు తక్కువగా ఉన్నాయని అంచనా వేస్తున్నారు. ఇది సామాన్యుల జేబులకు మరింత భారంగా మారే అవకాశం ఉంది. గత ఏడాది బర్డ్‌ఫ్లూ కారణంగా ధరలు పడిపోయినా, ఇప్పుడు మాత్రం రికార్డు స్థాయిలో పెరుగుతున్నాయి. గత నాలుగైదు నెలలుగా కోడి మాంసం ధరలు అటు ఇటుగా మారుతూ వచ్చినా, ఈ స్థాయిలో పెరగలేదు. ఏడాది కిందట బర్డ్‌ఫ్లూ భయంతో ప్రజలు కోడి మాంసం కొనడం తగ్గించారు. అప్పుడు ధరలు బాగా పడిపోయాయి. ప్రభుత్వ సహకారంతో పౌల్ట్రీ రైతులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అప్పట్లో కోడి మాంసం ధర గరిష్ఠంగా రూ. 285 దాటలేదు. డిసెంబర్ 21న కిలో మాంసం రూ. 240 ఉండగా, వారం రోజుల్లోనే రూ. 30 పెరిగింది. గత ఏడాది చివరిలో గరిష్ఠ ధర రూ. 280గా నమోదైంది. ఇప్పుడు తాజాగా రూ. 300కి చేరింది. సంక్రాంతి పండుగ దగ్గర పడుతుండటంతో, కోళ్ల ఉత్పత్తి తగ్గడం కూడా ధరల పెరుగుదలకు కారణమని వ్యాపారులు వివరిస్తున్నారు. రెండు వారాలకు పైగా కోడిగుడ్డు ధర రూ. 8.5 గానే ఉంది. సంక్రాంతి పండుగ వరకు కోడిగుడ్డు ధర కూడా తగ్గే అవకాశం లేదని తెలుస్తోంది. ఈ ధరల పెరుగుదల వినియోగదారులకు భారంగా మారింది. చికెన్ రేట్లు పెరగడంతో చాలామంది ప్రత్యామ్నాయంగా చేపలు కొనుగోలు చేస్తున్నారట.

# ఎట్టకేలకు కొత్త హైవే అందుబాటులోకి.. హైదరాబాద్ త్వరగా వెళ్లొచ్చు, 5 గంటల సమయం ఆదా!



అమరావతి : పశ్చిమగోదావరి జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ హైవేపై వాహనాల రాకపోకలు త్వరలో ప్రారంభం కానున్నాయి. వైరా నుంచి జంగారెడ్డిగూడెం వరకు నిర్మిస్తున్న ఈ రహదారి, ఖమ్మం నుంచి దేవరపల్లి వరకు విస్తరించి ఉంది. కోర్టు వివాదాలు పరిష్కారమవడంతో పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ హైవే పూర్తయితే హైదరాబాద్-విశాఖపట్నం మధ్య ప్రయాణ దూరం గణనీయంగా తగ్గుతుంది. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లేవారికి ఈ హైవే చాలా అనుకూలంగా ఉంటుంది.. విజయవాడ కూడా వెళ్లాల్సిన అవసరం ఉండదు. పశ్చిమగోదావరి జిల్లాలో గ్రీన్‌ఫీల్డ్ హైవేపై వాహనాలు త్వరలో పరుగులు తీయనున్నాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ హైవేపై వాహనాల రాకపోకలకు 'గ్రీన్'సిగ్నల్ ఇవ్వడానికి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వైరా నుంచి జంగారెడ్డిగూడెం వరకు ఈ హైవేను అందుబాటులోకి తీసుకురావాలని అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ యాక్సిస్ కంట్రోల్ గ్రీన్‌ఫీల్డ్ రహదారి, తెలంగాణలోని ఖమ్మం నుంచి తూర్పు గోదావరి జిల్లాలోని దేవరపల్లి వరకు నిర్మిస్తున్నారు. తెలంగాణలోని ఖమ్మం నుంచి ఏపీలోని దేవరపల్లి వరకు నిర్మిస్తున్న యాక్సిస్ కంట్రోల్ గ్రీన్‌ఫీల్డ్ రహదారి పనులు వేగంగా జరుగుతున్నాయి. దీని మొత్తం పొడవు 162.10 కిలోమీటర్లు. ఈ ప్రాజెక్టులో భాగంగా, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో 56.88 కిలోమీటర్ల రహదారి నిర్మాణం జరుగుతోంది. చింతలపూడి మండలం రేచర్ల దగ్గర ఈ రహదారి ఏలూరు జిల్లాలోకి ప్రవేశించి, కన్నాయగూడెం వరకు సుమారు 40 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. కొంతకాలం క్రితం, ఏలూరు జిల్లాలోని యర్రంపేట, కన్నాయగూడెం సమీపంలో కోర్టు కేసుల కారణంగా రహదారి నిర్మాణ పనులు ఆగిపోయాయి. అప్పట్లో కేవలం రెండు కిలోమీటర్ల మేర పనులు మాత్రమే పెండింగ్‌లో పడ్డాయి. అయితే, ప్రస్తుతం ఆ అడ్డంకులు తొలగిపోయి, రహదారి పనులు చాలా వేగంగా జరుగుతున్నాయి. మిగిలిన రహదారి నిర్మాణం దాదాపు పూర్తయింది. సంబంధిత అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, మిగిలిన రెండు కిలోమీటర్ల పనులు కూడా మరో రెండు నెలల్లో పూర్తయ్యే అవకాశం ఉంది. ఈ రహదారి మొత్తం పూర్తయి, వాహనాల రాకపోకలు ప్రారంభమైతే, ఖమ్మం నుంచి దేవరపల్లికి ప్రయాణించే దూరం చాలా వరకు తగ్గుతుంది. ఇది ప్రయాణికులకు, రవాణాకు ఎంతో సౌకర్యవంతంగా మారుతుంది. నేషనల్ హైవే 365 బీజీ కింద ఖమ్మం - దేవరపల్లి నాలుగు వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారి 162 కి.మీ మేర సుమారు రూ. 4,609 కోట్లతో నిర్మాణం చివరి దశకు చేరుకుంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే హైదరాబాద్ నుంచి విశాఖపట్నం మధ్య దూరం సుమారు 125 కిలోమీటర్లు తగ్గుతుంది. ఎందుకంటే.. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లాలంటే విజయవాడ మీదుగా 676 కి.మీ 12 గంటలు ప్రయాణించాలి. అదే ఈ హైవే అందుబాటులోకి వస్తే దాదాపు 125 కి.మీ.దూరం తగ్గుతుందని.. దాదాపు 5 గంటల వరకు సమయం ఆదా అవుతుంది అంటున్నారు. ఏలూరు, తూర్పు గోదావరి జిల్లాల మధ్య కొంత భూమికి సంబంధించిన వివాదం కోర్టులో ఉండటంతో పనులు నిలిచిపోయాయి. ఇప్పుడు ఆ వివాదం పరిష్కారం కావడంతో, రహదారి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ పనుల్ని త్వరగా పూర్తిచేసి అందుబా?టులోకి తీసుకొచ్చే పనిలో ఉన్నారు.

# రేవంత్ పై పవన్ కొత్త అస్త్రం, ఢిల్లీ మార్క్ గేమ్ - కీలక మలుపు..!

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాలు కొత్త టర్న్ తీసుకుంటున్నాయి. మున్సిపల్ ఎన్నికలకు ప్రభుత్వం సిద్దం అవుతోంది. జూబ్లీహిల్స్.. పంచాయితీ ఎన్నికల ఫలితాలే మున్సిపాల్టీల్లోనూ రిపీట్ అవుతాయని కాంగ్రెస్ ధీమా వ్యక్తం చేస్తోంది. త్వరలో గ్రేటర్ పరిధిలోనూ ఎన్నికలు జరగాల్సి ఉంది. గ్రేటర్ పునర్విభజన ద్వారా కాంగ్రెస్ కొత్త స్కెచ్ వేస్తోంది. ఇదే సమయంలో బీజేపీ, బీఆర్ఎస్ అప్రమత్తం అయ్యాయి. ఎన్డీఏ భాగస్వామిగా ఉన్న పవన్ తాజాగా తీసుకున్న నిర్ణయం కొత్త సమీకరణాల దిశగా కనిపిస్తోంది. రేవంత్ లక్ష్యంగా కొత్త రాజకీయం మొదలైంది.తెలంగాణ రాజకీయంలో కొత్త సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ త్వరలో జరిగే మున్సిపల్.. ఆ తరువాత గ్రేటర్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను దెబ్బ తీయటమే లక్ష్యంగా కొత్త వ్యూహాలు సిద్ధం చేస్తున్నాయి. గ్రేటర్ ఎన్నికల కోసం సీఎం రేవంత్ ముందస్తుగానే ఫోకస్ చేసారు. గ్రేటర్ విస్తరించి 300 వార్డులు చేసారు. దీంతో.. గ్రేటర్ లో పట్టు కోసం.. గత ఫలితాల్లో బలం చాటిన విధంగా గ్రేటర్ పైన జెండా ఎగుర వేయాలని బీఆర్ఎస్..బీజేపీ భావిస్తున్నాయి.దీంతో, జూబ్లీహిల్స్ లో ఓటింగ్ సమీకరణాలు చూసిన బీజేపీ కొత్త ఎత్తుగడ వేస్తోంది. ఏపీలో ఎన్డీఏలో భాగస్వాములుగా ఉన్న పార్టీలతో కలిసి హైదరాబాద్ లో పోటీ చేసేందుకు ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తి కర నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ పార్టీ నేతలకు కీలక ఆదేశాలు ఇచ్చారు.తెలంగాణ రాష్ట్ర జనసేన కమిటీలను పవన్ రద్దు చేసారు. వాటి స్థానంలో అడ్ హాక్ కమిటీల నియామకం దిశగా పవన్ నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీని క్షేత్ రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా కమిటీల్లో మార్పులు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ నేతలు వెల్లడించారు. గ్రేటర్ తో పాటుగా వీరమహిళ, యువజన, విద్యార్థి విభాగ కమిటీలను రద్దు చేసి, వాటి స్థానంలో కొంతమంది సభ్యులతో తాత్కాలికంగా అడ్ హాక్ కమిటీలను నియామకం చేయనున్నారు. 30 రోజుల పాటు అడ్ హాక్ కమిటీ పని చేస్తుందని వెల్లడించారు.ప్రతి నియోజకవర్గం, ఉఊఓఅ 300 వార్డుల్లో పర్యటించి నుంచి కనీసం ఐదుగురు సభ్యులతో జాబితాను సిద్ధం చేసి పార్టీ



కార్యాలయం దృష్టికి ఈ అడ్ హాక్ కమిటీ సభ్యులు తీసుకు రానున్నారు. త్వరలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే చేసేలా నూతన కమిటీల ప్రకటన ఉంటుందని ప్రకటించారు. ప్రధానంగా గ్రేటర్ పరిధిలో బలం పెంచుకోవటం ద్వారా కాంగ్రెస్ ను టార్గెట్ చేసేందుకు సిద్దం అవుతున్నట్లు తెలుస్తోంది. దీని ద్వారా గ్రేటర్ లో రానున్న రోజుల్లో చోటు చేసుకునే పరిణామాల పైన ఉత్కంఠ కొనసాగుతోంది.

# రూ.6 వందల కోట్ల ఆఫర్ కాదని చింతపండు వ్యాపారంలోకి..




హైదరాబాద్: బాల్యంలో చింతచెట్టు కింద పడ్డ చింతకాయలు ఏరుకుని.. వాటికి ఉప్పు-కారం అంటించి తినని వారు చాలా అరుదు. అయితే ఆ చిన్ననాటి రుచినే ఒక ఇంజనీర్ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన వ్యాపారంగా మార్చాడు. కర్ణాటక రాష్ట్రం బైలహ్పంగల పట్టణానికి చెందిన గిరీశ్ హలసగి.. చింతపండుతో 'ఇమ్లీ చాకో' అనే వినూత్న ఉత్పత్తిని రూపొందించి, భారతదేశంలోనే తొలి పేటెంట్‌ను సొంతం చేసుకున్న వ్యక్తిగా చరిత్ర సృష్టించారు.గిరీశ్ హలసగి రిటైర్డ్ ఉపాధ్యాయులు మహదేవప్ప, వీరమ్మ దంపతుల కుమారుడు. చదువులో ఎప్పుడూ ముందుండే గిరీశ్, ఎస్ఎస్ఎల్సీ, పీయూసీ, ఇంజినీరింగ్‌లో టాపర్‌గా నిలిచారు. 2002లో బాగల్‌కోట్‌లోని బసవేశ్వర ఇంజినీరింగ్ కాలేజీలో ఇండస్ట్రియల్ ప్రొడక్షన్‌లో బీఈ పూర్తి చేశారు. చదువు పూర్తయ్యాక మంచి ఉద్యోగ అవకాశాలు వచ్చినప్పటికీ.. తన ఊరికి, తన మట్టికి ఏదైనా చేయాలనే తపన ఆయనను ముందుకు నడిపించింది.2013-14లో ఒక ప్రముఖ సంస్థ.. గిరీశ్‌కు ఏకంగా రూ.600 కోట్ల విలువైన ఉద్యోగ ఆఫర్ ఇచ్చింది. అయితే ఆ ఆఫర్‌ను ఆయన తిరస్కరించారు.డబ్బు కంటే నా కల పెద్దది. నా ప్రతిభ నా ఊరికి ఉపయోగపడాలి. నా లక్ష్యం రూ.1000 కోట్ల వ్యాపారం సృష్టించడం అనే దృఢమైన నమ్మకంతో ఆయన స్వంత ప్రయాణాన్ని ప్రారంభించారు.చింతపండుకు సరైన గుర్తింపు రావడం లేదని గ్రహించిన గిరీశ్.. 2016లో పరిశోధనలకు శ్రీకారం చుట్టారు. దాదాపు నాలుగున్నరేళ్ల పాటు అనేక ప్రయోగాలు చేశారు. చింతపండు, బెల్లం, ఉప్పు, మిరియాలు, జీలకర్ర వంటి సహజ పదార్థాలతో చాకో అనే ప్రత్యేకమైన ఉత్పత్తిని అభివృద్ధి చేశారు. ఈ ప్రయోగాల కోసం దాదాపు రూ.60 లక్షల వరకు అప్పులు కూడా చేశారు.సాధారణంగా చింతపండును గుజ్జుగా అమ్మే విధానానికి భిన్నంగా.. గిరీశ్ దాన్ని చిన్న చిన్న చాక్లెట్‌లా ఆకర్షణీయమైన ప్యాకింగ్‌లో తీసుకొచ్చారు. రంగురంగుల అల్యూమినియం ఫాయిల్స్‌లో ప్యాక్ చేసిన ఇమ్లీ చాకో పిల్లల నుంచి పెద్దల వరకు అందరినీ ఆకట్టుకుంటోంది. ప్రదర్శనల్లో పిల్లలు ఆయనను ప్రేమగా చాకో అంకుల్ అని పిలవడం విశేషం. 2021లో పేటెంట్ కోసం దరఖాస్తు చేయగా.. 2025 ఏప్రిల్ 25న అధికారికంగా పేటెంట్ లభించింది. దీంతో చింతపండు చాకోకు పేటెంట్ పొందిన తొలి భారతీయుడిగా గిరీశ్ హలసగి రికార్డు సృష్టించారు. పేటెంట్ వచ్చిన తర్వాత ఈ ఉత్పత్తికి డిమాండ్ మరింత పెరిగింది.ప్రస్తుతం ఇమ్లీ చాకోను అమెరికా, ఇంగ్లండ్, కెనడా, జర్మనీ, ఇటలీ, ఆస్ట్రేలియా, రష్యా సహా 17 దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. దేశంలో గోవా, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఢిల్లీ వంటి రాష్ట్రాల్లోనూ మంచి ఆదరణ లభిస్తోంది. వ్యాపారంతో పాటు సామాజిక బాధ్యతను కూడా గిరీశ్ మరిచిపోలేదు. ఆశా హోమ్ ఎంప్లాయ్‌మెంట్ ద్వారా స్థానిక మహిళలకు ఉపాధి కల్పిస్తున్నారు. ప్రస్తుతం తొమ్మిది మంది మహిళలు ఇక్కడ పనిచేస్తూ నెలకు రూ.10 వేల వరకు ఆదాయం పొందుతున్నారు. భార్య ఆశ కూడా వ్యాపారంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.ఆరోగ్యపరంగా కూడా 'ఇమ్లీ చాకో' ఎంతో ప్రయోజనకరమని గిరీశ్ చెబుతున్నారు. జీర్ణశక్తిని పెంచడం, మలబద్ధకం తగ్గించడం, రోగనిరోధక శక్తిని మెరుగుపరచడం వంటి లాభాలు ఉన్నాయని ఆయుర్వేద నిపుణులు పేర్కొంటున్నారు. భవిష్యత్తులో బైలహ్పంగలలో ఒక పెద్ద ఎంఎన్‌సీ స్థాయి సంస్థను స్థాపించడమే తన లక్ష్యమని గిరీశ్ అంటున్నారు.

# మమతా బెనర్జీకి వైఎస్ జగన్ సర్ ప్రైజ్..! బెంగాల్ ఎన్నికల వేళ ట్విస్ట్..!



న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీకి వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ ఇవాళ సర్ ప్రైజ్ ఇచ్చారు. ఇవాళ ఆమె పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు పెడుతూ ట్వీట్ చేశారు. అయితే ఇందులో సర్ ప్రైజ్ ఏముంది అనుకుంటున్నారా.. అక్కడే అంతా ఉంది. ప్రస్తుతం బెంగాల్ లో అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఈ ఎన్నికల్లో మమతను ఎలాగైనా ఓడించాలని బీజేపీ శతవిధాలా ప్రయత్నాలు ఇస్తోంది. ఇలాంటి వేళ జగన్ ట్విస్ట్ ఇచ్చారు.వైఎస్ జగన్ నేతృత్వంలోని వైఎస్సార్సీపీ అధికారంలోకి రాకముందు నుంచే బీజేపీకి దగ్గరవుతూ వచ్చింది. అధికారంలోకి వచ్చాక అయితే ప్రధాని మోడీ, అమిత్ షాలకు జగన్ పూర్తిగా దగ్గరయ్యారు. అయితే ఏపీకి కావాల్సిన నిధుల్ని, ప్రాజెక్టుల్ని మాత్రం అనుకున్న స్థాయిలో సాధించుకోలేకపోయారు. చివరికి బీజేపీ జగన్ కు హ్యాండిచ్చి ఆయన రాజకీయ శత్రువులు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తో జట్టు కట్టి ఏపీ ఎన్నికల్లో గెలిచింది. అయినా జగన్ బీజేపీని వీడలేదు.అయితే తాజాగా బీజేపీ విషయంలో జగన్ అంచనాల్లో పెద్దగా మార్పు రాకపోయినా రాబోయే రోజుల్లో జాతీయ స్థాయిలో రాజకీయాలు ఎలా ఉంటాయో తెలియదు. ఒకప్పుడు జగన్ ను వద్దనుకున్న కాంగ్రెస్ పార్టీ పట్ల ఆయనకు ఇప్పటికీ శత్రుత్వం తగ్గలేదు. కానీ కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి అధికారంలోకి వచ్చే పరిస్థితి ఉంటే జగన్ కు మద్దతుగా లాబీయింగ్ చేయడానికి ఎవరో కొందరు తప్పనిసరి. అటువంటి పరిస్థితుల్లో జగన్ కచ్చితంగా చూసేది ఓ మమత, ఓ శరద్ పవార్ వైపే. అందుకే మమతకు బెంగాల్ ఎన్నికలకు ముందే వచ్చిన పుట్టినరోజుకు శుభాకాంక్షలు చెప్పడం ద్వారా జగన్ ఓ ఆప్షన్ తనకు అందుబాటులో ఉంచుకున్నట్లయింది.

# పోలవరంపై సుప్రీంకోర్టు షాక్..!



అమరావతి :రెండు తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదానికి దారి తీసిన పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్ట్ నిర్మాణంపై దేశ అత్యున్నత న్యాయస్థానంలో వాడివేడిగా వాదనలు సాగాయి. ఏపీ ప్రభుత్వం తలపెట్టిన ఈ ప్రాజెక్ట్ ను తెలంగాణ గట్టిగా వ్యతిరేకిస్తోంది. స్వయానా పిటీషన్ దాఖలు చేసింది. ఈ ప్రాజెక్ట్ వల్ల తమ రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేసింది. వాదనలను విన్న అనంతరం సుప్రీంకోర్టు.. తదుపరి విచారణను ఈ నెల 12వ తేదీకి వాయిదా వేసింది.ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటీషన్ విచారణకు వచ్చింది. తెలంగాణ, ఏపీ తరఫు సీనియర్ అడ్వొకేట్లు అభిషేక్ మను సింఘ్వీ, ముకుల్ రోహత్గీ తమ వాదనలు వినిపించారు. పోలవరం ప్రాజెక్టులో భాగంగా చేపడుతున్న కాలువల నిర్మాణం వల్ల వరద నీటిపై తెలంగాణకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని మను సింఘ్వీ ఆందోళన వ్యక్తం చేశారు. నీటి మళ్లింపును నిలిపివేయాలని ఇప్పటికే కేంద్ర జల సంఘం (అచిఅ) సూచించిన విషయాన్ని గుర్తు చేశారు.అయినప్పటికీ ఏపీ ప్రభుత్వం నల్లమల సాగర్ పనులు కొనసాగిస్తోందని, దీన్ని అడ్డుకోవడానికి సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందని వివరించారు. దీనిపై సీజేఐ స్పందించారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు కావడం వల్ల కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకుండా ఎటువంటి మార్పులు లేదా మళ్లింపులు సాధ్యపడవని స్పష్టం చేశారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే కమిటీని ఏర్పాటు చేసిందని, దీని ముందు అభ్యంతరాలు తెలియజేయాలని సూచించారు.ఇటువంటి అంతర్రాష్ట్ర జల వివాదాల విషయంలో ఆర్టికల్ 131 ప్రకారం సివిల్ సూట్ దాఖలు చేయడమే సరైన మార్గమని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. దీనికి మను సింఘ్వీ బదులిచ్చారు. నిర్మాణ పనుల గురించి మాత్రమే కమిటీ ముందు ప్రస్తావించడానికి అవకాశం ఉందని, స్టే ఇచ్చే అధికారం లేదని వివరించారు. స్టే విషయంలో తుది నిర్ణయం/ఆదేశాలను సుప్రీంకోర్టు ఇవ్వాలని వ్యాఖ్యానించారు. ఇవే పనులు ముమ్ముందు కూడా వాటిని రద్దు చేయడం అసాధ్యమవుతుందని పేర్కొన్నారు.ముకుల్ రోహత్గీ తన వాదనలను వినిపిస్తూ పోలవరంతో ముడిపడి ఉన్న మిగిలిన రాష్ట్రాలు కూడా పరిశీలించిన తర్వాతే నల్లమల సాగర్ డీపీఆర్ కు ఆమోదం లభిస్తుందని అన్నారు. తెలంగాణ ఆవిర్భవించక ముందు నుంచే పోలవరం ప్రాజెక్టు ఉందని గుర్తు చేశారు. వాదనలను విన్న అనంతరం సీజేఐ ధర్మాసనం ఈ నెల 12వ తేదీకి వాయిదా వేసింది.

# ఉచిత బస్సులు తుస్సు: తెలంగాణలో ప్రమాదపుటంచుల్లో విద్యార్థుల ప్రయాణం

హైదరాబాద్::తెలంగాణలో మహిళలకు ఉచిత బస్సు పథకం అమలులో ఉంటోంది. రాష్ట్రంలో ఏ మూల నుంచి ఏ మూలకైనా టీజీఎస్ఆర్టీసీ ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్ మహిళలు, విద్యార్థినులు.. ఉచితంగా ప్రయాణం సాగించవచ్చు. దీనికోసం రూపొందించిన మహాలక్ష్మి పథకం 2023 డిసెంబర్ లో అమలులోకి వచ్చింది. ఈ పథకం అమలులోకి వచ్చి రెండు సంవత్సాలు దాటిపోయినప్పటి?కీ.. చాలినన్ని బస్సులను అందుబాటులోకి తీసుకుని రావడంలో ప్రభుత్వం విఫలమైందనే ఆరోపణలు చాలాకాలం నుంచీ వినిపిస్తోన్నాయి.ఈ ఆరోపణలకు మరింత బలాన్ని ఇచ్చే ఉదంతం తాజాగా నారాయణపేట్ జిల్లాలోని మద్దూరు మండలంలో చోటు చేసుకుంది. మద్దూరులో కొందరు పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రమాదకరంగా ప్రయాణం సాగించడానికి సంబంధించిన వీడియో క్లిప్ ఒకటి సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. బస్సులు అందుబాటులో లేకపోవడం వల్ల సమయానికి పాఠశాలకు వెళ్లాలనే ఉద్దేశంతో ఓ ప్రైవేట్ వాహనం ఎక్కారు.అందులో స్థలం చాలకపోవడంతో దాని వెనుక వైపు ఉన్న రెయిలింగ్ పై నిల్చుని వేలాడుతూ ప్రయాణించారు. ఒకవైపు పుస్తకాల బ్యాగ్ బరువు, మరోవైపు కనీసం నిల్చోడానికి కూడా కష్టంగా అనిపించే రెయిలింగ్ పై అష్టకష్టాలు పడుతూ ఆ పిల్లలు స్కూల్ కు బయలుదేరి వెళ్లారు. ఇబ్బందులు పడుతూ వారు ప్రయాణించడం ఈ వీడియోలో స్పష్టంగా రికార్డయింది. వారిలో విద్యార్థినులే అధికంగా ఉన్నారు. ఇలా వేలాడుతున్న ఆ పిల్లల వాహనం పక్కనుంచే ఓ మారుతి వ్యాన్ దూసుకెళ్లడం ఇందులో చూడొచ్చు.ఈ ప్రయాణం నెటిజన్లను ఆందోళనకు గురి చేసింది. పాఠశాలలు తెరిచే సమయానికి బస్సులు అందుబాటులో లేకపోవడం, సర్వీసుల కొరత వల్లే ఇలా ప్రాణాలకు తెగించి



ప్రయాణిస్తున్నామని విద్యార్థులు చెబుతున్నారు. అధికారులు స్పందించి అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని వారి తల్లిదండ్రులు కోరుతున్నారు. ఉదయం, సాయంకాలం వేళ పాఠశాల సమయానికి అనుగుణంగా బస్సు సర్వీసులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని చెబుతున్నారు.

# తెలంగాణలో ఆసరా పింఛన్ల పెంపుపై కదలిక.. ముందుగా వారికే.. మంత్రి కీలక ప్రకటన..



హైదరాబాద్:: తెలంగాణలో దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని.. త్వరలోనే ఆసరా పింఛన్ల పెంపు ఉంటుందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రకటించారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 44 లక్షల మంది పింఛన్లు పొందుతున్నారు. ఎన్నికల హామీ ప్రకారం.. వృద్ధులు, ఇతరులకు ఇచ్చే రూ. 2,016 పింఛనును రూ. 4,000కు, అలాగే దివ్యాంగులకు ఇచ్చే రూ. 4,016 పింఛనును రూ. 6,000కు పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పింఛన్లతో పాటు దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం, అంధ విద్యార్థుల కోసం ప్రత్యేక డిగ్రీ కళాశాలలు, ఉచితంగా సహాయక పరికరాల పంపిణీ వంటి కీలక నిర్ణయాలను ప్రభుత్వం త్వరలోనే అమలు చేయనుందన్నారు.తెలంగాణలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించింది. ముఖ్యంగా దివ్యాంగులు ఇచ్చే ఆసరా పింఛన్ల పెంపుపై కసరత్తు వేగవంతం చేసింది. తాజాగా హైదరాబాద్ మలక్‌పేటలో గల దివ్యాంగుల సంక్షేమశాఖ కార్యాలయంలో నిర్వహించిన లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని మాట్లాడారు.దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. ఈ అంశాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్‌తో ఫోన్లో మాట్లాడగా.. త్వరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సానుకూల నిర్ణయం తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి అంధ, బధిర విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలను ప్రారంభిస్తామన్నారు. అంతేకాకుండా.. దివ్యాంగ జంటలు వివాహం చేసుకుంటే కల్యాణలక్ష్మితో పాటు అదనంగా మరో లక్ష రూపాయల ప్రోత్సాహకం కూడా అందిస్తున్నారు. అంతే కాకుండా.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం త్వరలోనే దివ్యాగులకు రూ.6000 పెన్షన్ అందజేస్తామని తెలిపారు.తెలంగాణలో దాదాపు 44 లక్షల మందికి పైగా ఆసరా పింఛన్లను పొందుతున్నారు. ఇందులో వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, బీడీ కార్మికులు, ఎయిడ్స్ బాధితులు, ఫైలేరియా బాధితులు ఉన్నారు. అయితే ప్రస్తుతం దివ్యాంగులకు నెలకు రూ. 4,016 అందుతుండగా.. వృద్ధులు, ఇతరులకు రూ. 2,016 పింఛనుగా ఇస్తున్నారు. అయితే ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం ఈ మొత్తాన్ని భారీగా పెంచాల్సి ఉంది. దీని ప్రకారం.. దివ్యాంగులకు ప్రస్తుతం ఉన్న రూ. 4,016 ను రూ. 6,000 కు పెంచే అవకాశం ఉంది. ముందుగా దివ్యాంగులకు అమలు చేసిన తర్వాత.. దశలవారీగా మిగిలిన వారికి పెంచిన పెన్షన్ అమలు చేసేందుకు ఆర్థిక శాఖ నివేదికలను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.దివ్యాంగుల కార్పొరేషన్ ద్వారా దాదాపు 8 వేల మందికి ఉచితంగా సహాయక పరికరాలు అందించాలని కూడా నిర్ణయించారు. పదో తరగతి వరకే ఉన్న బ్రెయిలీ లిపి పుస్తకాలను ఇంటర్మీడియట్, డిగ్రీ వరకు విస్తరించడం ద్వారా అంధ విద్యార్థుల చదువు మధ్యలో ఆగిపోకుండా చూడాలని ప్రభుత్వం భావిస్తోంది. పింఛన్ల పెంపుతో పాటు... అర్హులైన కొత్త లబ్ధిదారులను గుర్తించేందుకు గ్రామ సభల ద్వారా దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఇది అమలైతే రాష్ట్రంలోని లక్షలాది కుటుంబాలకు ఆర్థికంగా పెద్ద ఊరట లభిస్తుంది.

# India's roaring triumph: Lion population soars showcasing conservation success

Lion with its majestic looks in Manes and Elan and Tiger with its grace and gorgeous persona have made the wild world awe-inspiring and beautiful and India is fortunate to have them both thanks to our culture and nature-loving people. The Gujarat Forest Department recently announced the results of the 16th Lion census carried out earlier this month in May 2025. The population of Lions in the last five years jumped from 674 in 2020 to 891 now. It is an incredible increase of 32 per cent. Out of this 384 are in Gir National Park, Gir and Panis Sanctuary in Sasangir spread over 1410 sq km area (258.7 sq km in National Park and 1051.6 sq km in Sanctuary). The rest 340 almost 44 per cent Lions now live outside the Gir protective area network. The success of the Tiger, Lion and elephant is a remarkable example of the conservation of wildlife in the world and proves the professional mettle of foresters especially the field foresters who never hog the limelight and work silently in difficult interior areas devoid of basic civic amenities. The journey of conserving this majestic animal shows that Amreli District has shown the highest count of 257 lions. For the first time, 17 Lions were noticed in Barda sanctuary also. For the past 26 years from 205 in 1979-80, Lions now have a very viable population of 891 which opens up doors for scientific discussions so that its future management can be ensured with the support and cooperation of communities. The large increase in population will pose a management challenge of creating new habitats in the next 10 years when the population may go up sizably. The recent killing of a forest ranger by a Tiger in Ranthambore National Park has thrown a challenge to wildlife and forest experts on how to deal with the increasing population of carnivores like Tigers and Lions when we breach their habit of natural hunting instinct of searching for the prey.Wildlife and forest conservation received a big boost after the enactment of the Wildlife Act 1972 and the Forest Conservation Act 1980. The 'Project Lion' launched in the year 2020 has helped in the big rise in the Lion population and especially with the 27 per cent increase in the female population the chances of a further rapid increase in population are expected. Under Project Lion the Gujarat Forest Department focused on improving the habitat, Global positioning systems, use of magnetic sensor grids and the use of radio collars and camera traps thus monitoring the population effectively. The Lion census (unlike in the case of the Tiger census where pugmark and camera traps are used), is more authentic because direct Beat Verification was carried out by the staff by using robust scientific methods and dividing the area into regions, zones and sub-zones. For the future management of wildlife, it is necessary to analyse the geographic reach of the Asiatic Lion. It was widely spread in Asia from Saudi Arabia to Iran to Pakistan to Central and Western India and Bengal till the 19th century. In 1900 only about 100 lions were surviving. But this courageous animal living in groups called 'prides' was mercilessly easily hunted by cowards as they were easy targets to proclaim their so-called bravery in killing animals like Tigers and Lions. The Princely states used to invite Britishers for hunting expeditions and these people decimated a large population of Lions and Tigers. The Prides live in a well-defined territory and defend it. Over the years the habitat of the Lion in India deteriorated and the population shrunk to only around a dozen in the Gir Forest of Gujarat which was a part of the hunting area of Nawab of Junagarh. The 400 species of flora of deciduous scrub/forests (the best habitat for Lion) and perineal rivers like Hiran, Shetranji, Shingoda, and Dhatarwadi have played a crucial part along with Maldharies in conserving Lion in the Sasangir area. A few years ago, the Government of India tried to create another habitat for the Lion in Madhya Pradesh but the Gujarat Government did not agree to the translocation.The country has made a name for itself in the international arena by conserving its bio-diversity heritage despite a population of more than 143 billion. We have all the ecosystem's flagship species like the Lion, Tiger, Leopard and now the Cheetah. As the population of these carnivores is increasing, we need to ensure that the prey base for these species in forest areas does not shrink and the habitat is not fragmented. The euphoria of the Tiger and Lion census can not hide the precarious conditions of our natural forests as the Forest Survey India's 2023 State of Forest Report has candidly shown that regeneration in 48 per cent of the natural forests is inadequate and almost 46,000 hectares of forests have no tree growth.One of the direct impacts of forest degradation is in shrinking water levels in rainfed rivers like Narmada, and Godavari which survive on good natural forests. The use of water for irrigation and hydel projects is also reducing water in rivers. Groundwater recharge of aquifers also is affected by a lack of regeneration and deforestation. Similarly, the shrinking Glaciers are reducing water in our glacier-fed rivers like Ganga. According to Global Forest Watch, India has lost 2.3 million hectares of forest since 2000. This includes 4,14,000 hectares of humid primary forest from 2002 to 2023 and in 2024, India lost 18,200 hectares of primary forest. The forest officers though working hard enough barring a few young officers have been succumbing to bureaucratic and political pressures. The politicians regard them as road blockers in their vision of satisfying their vote bank and in governance without genuine political backing no cadre can work independently. One fine example is the way the Forest Rights Act 2006 is being implemented by the Tribal Affairs Ministry without having any cap on the date of application. It means you continue to encroach on forests and we are here to regularise it under the Act. This is not only detrimental to conser-

# A silent triumph or strategic gamble?


While Delhi claims strategic success, key questions linger: Was nuclear escalation ever imminent? Who brokered the ceasefire? As media hails a new deterrence era, critics warn that silent victories may sow deeper uncertainties Op Sindoor may have moved from Page One to Page Three. But it won't go away as PR people are making hay while the sun shines. In the 90-hour non-contact aerial skirmish, India's military performance is being hailed by Western experts as 'if not a victory, setting new benchmarks in precision strikes, deterrence domination and escalation control'. India, for the first time, achieved its stated objective with evidence of destroying terrorist infrastructure in the heart of Punjab, Pakistan and PoK in an unprecedented stand-off battle between two nuclear-armed nations. The IAF had to prioritise its counter-air operations between first neutralising Pakistan's air defence network and targeting terrorist hideouts as tasked.The limited political objective was achieved without deviation but with a bonus by inflating deterrence by punishment. By keeping the conflict limited and not inflicting further attrition of Rawalpindi's key military assets, Delhi showed strategic restraint. As Pakistan stole the battle of narratives, two different versions of the skirmish are available — that's how Rawalpindi is celebrating victory, promoting Gen Asim Munir to Field Marshal.No clarity is obtained about any nuclear trigger. President Trump has not ceased claiming at least eight times, US intervention to avert a bad nuclear war. No evidence is forthcoming about nuclear signalling during the skirmish. Doubts about who brokered the cease-fire have been cleared. Delhi claims it was done bilaterally with Pakistan DGMO approaching his Indian counterpart.But recall Islamabad had held in abeyance all bilateral treaties as part of its non-kinetic retaliation to Delhi suspending IWT. Further, the IAF



has withheld its combat losses, including aircraft. The Government has institutionalised its policy on silence. No parliamentary debate is likely on the military crisis, as in the past the Government had said it would affect the morale of troops and undermine national security. India is the only democracy that has prohibited discussion in Parliament — none after Uri surgical strikes, Balakot air strikes, Galwan fisticuffs and Op Sindoor. Yet, it will secure political dividends outside Parliament, hailing Prime Minister Modi's leadership, while his sycophants have already launched publicity campaigns, including distasteful comments like the armed forces are at his feet; it was Modi's Sena after Uri and on women. This time the plan is to extend Tiranga Yatra to year end to include Bihar elections. Op Sindoor will further politicise the military, endangering its professional, secular and apolitical hallmarks. But new age warfare military leadership doesn't seem to mind. Coercive diplomacy has two strands: coercion and the use of force to change Pakistan's congenital disease of waging CBT to keep Kashmir alive. At Kargil, India relied on the military backed by diplomacy. In Op Parakram, coercive diplomacy was supported by military mobilisation and the threat of war. During Uri, Balakot and Sindoor, military force dominated. Pakistan's military, which has never been under civilian control except briefly after defeat and surrender in 1971, has not abandoned Kashmir. Delhi has attempted to change the Pakistan military's behaviour either by coercion (including three imposed wars) or diplomacy. Munir's fiery speeches before the Pahalgam carnage made clear the centrality of Kashmir and the jugular vein. On Kashmir Solidarity Day, February 5, Munir said: "We have fought three wars over Kashmir. We will fight another ten if required." India's non-kinetic measures are proving effective but, surprisingly, diplomacy lagged 15 days before the launch of Op Sindoor. Again, between May 7 and 10, diplomacy went into static while Pakistani ministers were giving interviews to BBC, CNN and Al Jazeera. Delhi's diplomatic outreach was too little too late. The seven politico-diplomatic teams will certainly earn goodwill, not active support in the UN. Islamabad too has sent out its teams to counter Delhi's diplomatic offensive. Most of the international community is suffering from terrorism fatigue; the scourge has been contained. The wars in Ukraine and Gaza instead are grabbing headlines. So any preaching on terrorism by Indian diplomats will sway only a few in India's favour.Their support for Delhi is for the right to self-defence — not condemnation of Islamabad. Each country operates in the exercise of its self-interest, exposing the reality of India's strategic autonomy. Except for Israel's unqualified support, US, Russia and UK support is muted and issue-based. UK Foreign Secretary David Lamy visited Islamabad after Op Sindoor and said: "US and UK are working together for enduring ceasefire and dialogue is happening." So who can say India and Pakistan are not re-hyphenated and Kashmir not internationalised? Why India took its neighbourhood for granted is unclear. Not one country has unequivocally backed India's kinetic response while supporting its fight against terrorism. Foreign Minister Jaishankar has made some elucidations: first about informing Pakistan about the specificity of India's targeting during the kinetic response on May 7. He said: "Strikes were only against terrorist infrastructure, not the Pakistan military so it could stay out (but it chose not to)." On May 17, he stated unambiguously that Delhi informed Pakistan about targets "at the start of the operation", which was later corrected by MEA to read "Indian DGMO informed his counterpart at end of initial operation." On the next terrorist attack being regarded as an "act of war" Jaishankar said: "Another terrorist attack like Pahalgam." But no two attacks are similar. He has emphatically denied any third-party role in any mediation, alluding to the US and UK.Finally, after years of insisting that terror and talks will not go together, he relented, saying: "We will talk — but only about terrorism and Kashmir, only return of PoK." Every India–Pakistan crisis except during this BJP Government has led to dialogue. Intelligence and operational failures must not be overlooked. The four Pahalgam terrorists have still not been accounted for. Two additional brigades are deployed. Three terrorist encounters have taken place since Pahalgam. Pakistan's warning of revenge after the explosions in Jaffer Express in Balochistan, attributed to India before Pahalgam, was ignored. The new Multi-Agency Centre in Delhi — an extension to the IB chief, like Munir's promotion — should not mask failures. Non-kinetic measures, including dialogue, will be more effective than the new normal.

# India faces sweltering summer ahead

The early onset of extreme heat, echoing patterns seen in 2022, signals a worrying shift in climate trends and raises urgent concerns for public health, agriculture, and energy infrastructure across North IndiaNorth India is experiencing a severe heatwave much sooner than anticipated this year. On Monday, 7th April, Delhi recorded its first heatwave of the season, with the temperature at the Safdarjung Observatory reaching 40.2°C. The India Meteorological Department (IMD) has released a yellow alert for the national capital and recommended that residents take essential precautions. Different areas of the city recorded even elevated temperatures, with Ridge and Aya Nagar stations noting 41°C, while Palam and Lodhi Road logged approximately 39°C. As per the IMD, the heatwave thresholds were formally reached at three prominent weather stations — Safdarjung, Ridge, and Aya Nagar — indicating the beginning of Delhi's first significant heat event of the year.What's concerning is the timing. Usually, Delhi surpasses the 40°C threshold in the second half of April. This year, the limit was surpassed in early April, echoing the pattern of 2022 when the initial heatwave occurred on 8th April. These early occurrences indicate a significant change in weather patterns and evoke serious worries for the upcoming months. Predictions indicate that temperatures will escalate in the upcoming days, with highs anticipated to increase by an additional 2 to 4°C.A slight decrease in temperatures could occur in the second week of April, yet the overall seasonal forecast appears bleak. The IMD's forecasts for April to June indicate a higher-than-average count of heatwave days. This not only threatens public health but also exerts significant strain on agriculture, water resources, and energy systems throughout the area. Historically, heatwaves in India have resulted in thousands of fatalities, with certain years experiencing severe consequences. In 1998, more than 2,500 individuals perished from severe heat conditions throughout North India, particularly in Uttar Pradesh, Bihar, and Orissa. The incident remains among the most severe heatwaves in India's history, greatly impacting impoverished rural communities that have restricted access to cooling and water resources. In 2002, approximately 1,030 fatalities were documented in Andhra Pradesh, especially in coastal areas where temperatures exceeded 48°C.A major heatwave in 2010 resulted in about 300 deaths in Gujarat and Rajasthan. Ahmedabad encountered several days with tempera-



tures surpassing 46°C, leading to conversations about managing urban heat.The 2015 heatwave ranked among the most devastating in recent history, claiming over 2,500 lives, with more than 1,700 occurring in Andhra Pradesh alone. Cities such as Hyderabad, Khammam, and Guntur experienced temperatures exceeding 47°C for several consecutive days.

# How protectionism fuels economic collapse


From ancient Rome to modern America, the impulse to wall off economies in times of crisis has proven consistently disastrous. Whether through tariff wars, currency debasement, or autarkic fantasies, economic nationalism has repeatedly triggered collapse — not recovery Politicising structural economic fundamentals always leads to chaos, as history tells us. In the early 1930s, American President Herbert Hoover faced an agonising decision.The global economy, already reeling from the crash of 1929 and the calamity of the Great Depression, presented Hoover with mounting demands from his supporters for protectionism as a means of shielding the American economy from further harm. Consequently, Hoover signed the Smoot–Hawley Tariff Act into law in 1930 — a move that would intensify the already dire global economic conditions.This decision, widely criticised in hindsight, set off a catastrophic chain reaction, exemplifying the dangerous allure of economic nationalism during times of crisis. The lessons drawn from this historic episode offer a sobering reminder of the long-term dangers of such policies, yet our leaders often fail to learn from the past.The Smoot– Hawley Tariff Act, enacted in 1930, was meant to protect American industries — particularly agriculture and manufacturing — from foreign competition. Yet, as Charles Kindleberger documented in The World in Depression 1929–1939, the tariff's effects were disastrous. While it was designed to support domestic production, it ignited a trade war in which other nations retaliated by imposing their tariffs on U.S. goods. The resulting collapse in global trade exacerbated the suffering of millions.U.S. exports, which were once a vital source of income for American farmers and manufacturers, fell precipitously. In 1929, exports stood at $5.2 billion; by 1933, they had plummeted to just $1.7 billion. This shift not only deepened the economic recession in the United States but also reverberated around the globe, extending the depression far beyond America's borders.The hidden story behind this decision is that Hoover's political and economic advisers ignored the advice of economists who



foresaw the catastrophic repercussions.A petition signed by more than 1,000 economists warned that increasing tariffs would lead to a trade war, stifling the global economy and exacerbating unemployment. Yet, Hoover prioritised his political stability.The Smoot–Hawley Act was a symptom of a broader failure to understand the interconnectedness of the world economy. Similarly, the global recession following World War I revealed the limitations of protectionism. In the 1920s, to stabilise war-torn economies, many European countries embraced tariffs to protect their nascent industries from cheap imports.This short-term solution, while intended to stabilise national economies, set the stage for a vicious cycle of retaliation and economic isolation. As Eric Hobsbawm noted in The Age of Extremes: The Short Twentieth Century, 1914–1991, "The interwar years were a period of economic chaos, made worse by the fragmentation of the global economy into protectionist blocs."What we continue to see is that history repeats itself — not out of inevitability, but through the irony of humanity's failure to learn from its past. One of the earliest examples of economic collapse, though rarely discussed today, can be found in the fall of the Roman Empire.As the Roman Empire expanded in the 2nd century CE, its need for resources grew exponentially. To fund its vast military and political apparatus, the Empire engaged in what was effectively an early form of debt accumulation and currency debasement.Roman coins were frequently alloyed with cheaper metals, diluting their value and triggering inflation. The inability to stabilise the monetary system contributed to the destabilisation of the Empire's economy, leading to a systemic collapse that weakened its ability to resist external pressures. Edward Gibbon, in The History of the Decline and Fall of the Roman Empire, described this economic turmoil as a result of "extravagance in the public and private sectors."This pattern of financial mismanagement, he suggested, undermined the very foundations of the Empire, which could no longer bear the weight of excessive spending, unsustainable taxation, and an inflated currency.Similarly, the economic troubles of ancient Greece offer a parallel cautionary tale. During the Peloponnesian War (431–404 BCE), Athens, to fund its war effort, levied excessive taxes and imposed strict trade restrictions. This, combined with the city's overreliance on its navy and the weakening of its internal markets, led to an economic crisis that eventually contributed to Athens' defeat. Donald Kagan, in The Peloponnesian War, asserts that Athens' failure to maintain a balanced and open economic system, while succumbing to protectionist pressures, accelerated its downfall.He describes the policy shifts as being rooted in "economic myopia," where short-term political goals trumped long-term economic health —much as Hoover's short-term political calculations led to the deterioration of the global economy in the 1930s.While these ancient economies were not directly connected in the same way that today's globalised world is, their struggles show that the same principles were at play. Protectionist policies, whether in the form of excessive tariffs, debt accumulation, or restrictive trade practices — repeatedly led to economic fragility.In the 1980s, the global economy once again found itself ensnared in a series of crises, including the oil shock, stagflation, and the collapse of the Bretton Woods system of fixed exchange rates. The United States, under President Richard Nixon, imposed wage and price controls in a bid to address inflation — a policy that proved ineffective and harmful to the economy.Meanwhile, the oil embargo imposed by OPEC countries pushed the price of oil to unprecedented levels, leading to a global recession.In the wake of these crises, countries once again turned to protectionist policies in an attempt to shield their domestic industries from the effects of global instability. However, this cycle of protectionism and economic isolation only served to exacerbate the global economic challenges — much as it had in the 1930s.In this context, President Trump's trade war with China and other nations, although they were given a 90-day grace period, unlike China — mirrors Hoover's protectionist actions and serves as a stark reminder of the dangers of economic isolationism. The pursuit of autarky (economic self-sufficiency) is the most destructive economic goal in recent history. As former Secretary of the US Treasury, Larry Summers told Ian Bremmer, American political scientist and author, it is the "worst, most consequential self-inflicted wound in US economic policy" since World War II.The escalating tariffs, which aim to address trade imbalances and protect American industries, could have far-reaching consequences not just for the US, but for the entire global economy. Paul Krugman has pointed out that protectionist measures often lead to a "race to the bottom," where countries retaliate with their tariffs, stifling trade, increasing prices, and ultimately harming consumers.The Great Depression, the oil crises of the 1970s, the global debt crisis of the 1980s, and the ancient economic collapses of Rome and Athens serve as grim reminders of the dangers of economic isolationism and the failure to recognise the interconnectedness of global systems. These historical episodes accentuate a bitter reality: societies are often destroyed not by external forces, but through their internal failings.This recurring theme of self-destruction, driven by short-sighted political decisions and economic nationalism, highlights the failure to learn from history. To avoid repeating past mistakes, global economic policies must shift away from protectionism and embrace cooperation. However, political short-termism today ensures we risk repeating the errors that led to the collapse of past civilisations.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM







## టీమిండియాలోకి కొత్త రక్తం: 'నెక్ట్స్ జనరేషన్' స్టార్స్ వీరే!



టీమిండియా క్రికెట్‌లో ఇప్పుడు మార్పుల పర్వం నడుస్తోంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజాలు ఇప్పటికే పొట్టి ఫార్మాట్‌కు గుడ్ బై చెప్పగా.. మిగిలిన ఫార్మాట్లలో కూడా సీనియర్ల స్థానాన్ని భర్తీ చేసేందుకు సెలక్టర్లు యువ ఆటగాళ్ల వైపు చూస్తున్నారు. 2026లో భారత జట్టులోకి అరంగేట్రం చేసే అవకాశం ఉ?న ఏడుగురు మోస్ట్ టాలెంటెడ్ ప్లేయర్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

1.వైభవ్ సూర్యవంశీ

కేవలం 14 ఏళ్ల వయసులోనే ఐపీఎల్ చరిత్రలో సెంచరీ సాధించిన అత్యంత పిన్న వయస్కుడిగా వైభవ్ రికార్డు సృష్టించాడు. ఈ సంవత్సరం వైభవ్ సూర్యవంశీకి 15 ఏళ్లు నిండుతాయి. ఐసీసీ నిబంధనల ప్రకారం 15 ఏళ్లు నిండిన వారు సీనియర్ జట్టుకు ఆడవచ్చు. తన విస్ఫోటక బ్యాటింగ్ తో వైభవ్ ఇప్పటికే అందరి దృష్టిని ఆకర్షించాడు.

2. ఆయుష్ మాత్రే

అండర్-19 ప్రపంచకప్‌లో భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్న ఆయుష్ మాత్రే.. దేశవాళీ క్రికెట్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 660 పరుగులు, టీ20ల్లో 56.50 సగటుతో 565 పరుగులు సాధించి సెలెక్టర్ల రేసులో ముందున్నాడు.

3. ప్రియాన్ష్ ఆర్య

ప్రియాన్ష్ ఆర్య ఢిల్లీ ప్రీమియర్ లీగ్ (ఆఖఒ)లో ఒకే ఓవర్లో 6 సిక్సర్లు బాది వార్తల్లో నిలిచాడు. రంజీ ట్రోఫీ అరంగేట్రంలోనే 71 పరుగులతో ఆకట్టుకున్న ఈ యువ ఆటగాడు, ఐపీఎల్ 2026లో రాణిస్తే నేరుగా టీమిండియా జెర్సీని పొందే అవకాశం ఉంది.

4. ఆకిబ్ నబీ

జమ్మూ కాశ్మీర్‌కు చెందిన ఈ 29 ఏళ్ల పేసర్ కోసం ఐపీఎల్ వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ ఏకంగా రూ.8.40 కోట్లు ఖర్చు చేసింది. 36 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 125 వికెట్లు తీసిన రికార్డు ఇతని సొంతం. టీమిండియా పేస్ దళానికి ఇతను మంచి అదనపు బలం కాగలడు.

5. అశుతోష్ శర్మ

సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో కేవలం 11 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాది యువరాజ్ సింగ్ రికార్డును బద్దలు కొట్టాడు అశుతోష్. టీ20 ఫార్మాట్‌లో 1100కు పైగా పరుగులు చేసిన ఈ ఫినిషర్, వైట్ బాల్ క్రికెట్‌లో భారత జట్టుకు ఎంతో అవసరమైన ఆటగాడు.

6. విప్రజ్ నిగమ్

స్పిన్ బౌలింగ్‌తో పాటు లోయర్ ఆర్డర్‌లో మెరుపు వేగంతో బ్యాటింగ్ చేయగల సత్తా విప్రజ్ సొంతం. ఐపీఎల్ 2025లో 11 వికెట్లతో పాటు 179 స్ట్రైక్ రేట్‌తో పరుగులు చేశాడు. టీమిండియాకు ఎనిమిదో నంబర్‌లో బ్యాటింగ్ చేసే ఆల్‌రౌండర్ అవసరం ఇతనితో తీరే అవకాశం ఉంది.

7. రసిక్ సలామ్

జమ్మూ కాశ్మీర్ నుంచి వస్తున్న మరో పేసర్ రసిక్ సలామ్. టీ20ల్లో 42 మ్యాచ్‌ల్లో 50 వికెట్లు తీసి మంచి గణాంకాలను కలిగి ఉన్నాడు. ఐపీఎల్, డొమెస్టిక్ క్రికెట్‌లో స్థిరంగా రాణిస్తున్న రసిక్, త్వరలోనే భారత సీనియర్ జట్టు నుంచి పిలుపు అందుకునే అవకాశం ఉంది. సీనియర్ ఆటగాళ్లు రిటైర్మెంట్ వైపు అడుగులు వేస్తుండటంతో, 2026 సీజన్ ఈ యువ కిశోరాలకు స్వర్ణయుగంగా మారనుంది.

## రాజస్థాన్ రాయల్స్ కొత్త కెప్టెన్‌గా రవీంద్ర జడేజా?

ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందే క్రికెట్ వర్గాల్లో ఓ ఆసక్తికరమైన వార్త హల్చల్ చేస్తోంది. టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా రాజస్థాన్ రాయల్స్ తదుపరి సారథిగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల రాజస్థాన్ రాయల్స్ చేసిన ఓ సోషల్ మీడియా పోస్ట్ ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూర్చిందివచ్చే సీజన్ కోసం జరిగిన భారీ మార్పుల్లో భాగంగా రాజస్థాన్ రాయల్స్ తమ దీర్ఘకాల కెప్టెన్ సంజూ శాంసన్‌ను చెన్నై సూపర్ కింగ్స్‌కు ట్రేడ్ చేసింది. దీనికి బదులుగా సీఎస్కే నుంచి రవీంద్ర జడేజా, సామ్ కరణ్‌లను రాజస్థాన్ జట్టులోకి తీసుకుంది. సంజూ శాంసన్ నిష్క్రమణతో ఇప్పుడు రాజస్థాన్‌కు సమర్థుడైన నాయకుడి అవసరం ఏర్పడింది.రాజస్థాన్ రాయల్స్ తన అధికారిక సోషల్ మీడియా ఖాతాలో రవీంద్ర జడేజా ఫోటోను షేర్ చేస్తూ .. దానికి "త్వరలో తళపతి" అనే క్యాప్షన్‌ను జోడించింది. తమిళంలో 'తళపతి' అంటే నాయకుడు లేదా కమాండర్ అని అర్థం.ఈ పోస్ట్ చూసిన అభిమానులు రవీంద్ర జడేజానే రాజస్థాన్ తదుపరి కెప్టెన్ అని ఫిక్స్ అయిపోతున్నారు.జడేజాతో పాటు జట్టులో యువ రక్తం కూడా కెప్టెన్సీ రేసులో ఉంది. రియాన్ పరాగ్ 2025 సీజన్‌లో వైస్ కెప్టెన్‌గా వ్యవహరించారు. సంజూ లేని సమయంలో జట్టును నడిపించిన అనుభవం ఉంది. భవిష్యత్తు స్టార్లుగా పరిగణించబడుతున్న యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురేల్ కూడా రేసులో ఉన్నారు.అయితే సీనియారిటీ, గత అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుంటే జడేజాకే ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు కనిపిస్తోంది.

# రాజాసాబ్‌లో వాళ్లిద్దరే మెయిన్!

డార్లింగ్ ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో తెరకెకెక్కిన 'ది రాజాసాబ్' రిలీజ్ కౌంట్ డౌన్ మొదలైంది. మరో నాలుగు రోజుల్లో సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. చేతిలో ఉన్న ఈ కొద్ది సమయాన్ని టీమ్ ఏ మాత్రం మిస్ చేయడం లేదు. వీలైనంత సినిమాని జనాల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. పాన్ ఇండి యాలో సినిమాలో భారీ ఎత్తున రిలీజ్ అవ్వడంతో? అందుకు తగ్గ పబ్లిసిటీ ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. హారర్ థ్రిల్లర్ లో డార్లింగ్ ఎలా అలరిస్తాడు? ఎంతగా నవ్విస్తాడు మెప్పిస్తాడు? కవ్విస్తాడు? అంటూ ఒకటే క్యూరియాసిటీ నెలకొంది.అలాగే సినిమాలో ముగ్గురు హీరోయిన్లు నటించడం అంతే ఆసక్తికరం. ముగ్గురు హీరోయిన్లతో ప్రభాస్ నటించడం అన్నది ఇదే తొలిసారి. గతంలో ఇద్దరు భామల ముద్దుల ప్రియుడిగా చాలా సినిమాలు చేసాడు. కానీ ముగ్గురు భామల మధ్యలో నలిగిపోయే క్యారెక్టర్ పోషించడం ఇదే తొలిసారి. నిధి అగర్వాల్..మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ లు హీరోయిన్లుగా నటిస్తున్నారు. వాస్తవానికి ఇందులో ఇద్దరు హీరోయిన్లు కావాలని డార్లింగ్ మారుతిని రిక్వెస్ట్ చేయగా, ఇద్దరు కాదు..ముగ్గురును పెడదాం అంటూ రిద్ధి కుమార్ ని కూడా తీసుకొచ్చాడు.మరి కథలో ప్రధానంగా హైలైట్ అయ్యే హీరోయిన్లు ఎవరు? అంటే నిధి అగర్వాల్, మాళవికలుగా మారుతి కన్ఫమ్ చేసాడు. నిన్నమొన్నటి వరకూ హీరోయిన్ల ముగ్గురు పాత్రలు సమానంగా ఉంటాయని చర్చ జరిగింది. కానీ మారుతి క్లారిటీతో? ఇద్దరి భామలకే ఆ ఛాన్స్ అని తేలిపోయింది. మరి రిద్ధీ కుమార్ సంగతేంటి? అంటే ఆమెను కొన్ని సన్నివేశాలకే పరిమితం చేసినట్లు మారుతి మాటల్లో స్పష్టమవుతుంది. సినిమాలో తనది ఓ కీలక పాత్ర మాత్ర మేనన్నాడు. మరి ప్రత్యేకంగా ఆమెను ఎంపిక చేసుకోవడానికి గల కారణాలు ఏంటి? అంటే? రిద్ధీ కుమార్ లో ప్యూచర్ స్టార్ ని చూసి మారుతి ఎంపిక చేసినట్లు తెలిపాడు.వాస్తవానికి రిద్ధీ కుమార్ తెలుగులో నటించింది రెండు సినిమాల్లోనే. 'లవర్' ,' అనగనగా ఓ ప్రేమ కథ'లో హీరోయిన్ గా నటించింది. ఆ తర్వాత 'రాధేశ్యామ్' లో కీలక పాత్రలో కనిపించింది. అటుపై మళ్లీ తెలుగులో అవకాశాలు రాలేదు. మళ్లీ ఇంత కాలానికి రాజాసాబ్ లో మారుతి అవకాశం ఇచ్చాడు. నటిగా కంబ్యాక్ అవ్వడానికి మంచి ఛాన్స్ ఇది. సినిమా హిట్ అయితే రిద్దీకి మారుతి లైఫ్ ఇచ్చినట్లే అవుతుంది. ఇవి గాక రిద్దీ కుమార్ మలయాళం, హిందీలో కూడా కొన్ని సినిమాలు చేసింది. కానీ అక్కడా సక్సెస్ ఫుల్ కెరీర్ ని కొనసాగించడంలో విఫలమైంది.



## మరో టాలీవుడ్ ఛాన్స్‌ను అందుకున్న రుక్మిణి



రీసెంట్ టైమ్స్ లో హీరోయిన్లుగా ఎక్కువ వినిపిస్తున్న పేర్లు రష్మిక మందన్నా, శ్రీలీల, కియారా, భాగ్య శ్రీ బోర్సే. ఇలాంటి టైమ్ లో ఎవరూ ఊహించని విధంగా అవకాశాలు అందుకుంటూ తన పేరుని కూడా రేసులో ఉండేలా చేసుకున్నారు కన్నడ నటి రుక్మిణి వసంత్. కాంతార చాప్టర్1 లో రాజ కుమారి పాత్రలో ఎంతో అద్భుతంగా నటించి మెప్పించారు రుక్మిణి.సప్త సాగరాలు దాటి ఫ్రాంచైజ్ సినిమాల్లో నటించి తన నేచురల్ యాక్టింగ్ తో అందరినీ ఆకట్టుకున్న రుక్మిణి ఆ తర్వాత తెలుగులో నిఖిల్ హీరోగా అప్పుడో ఇప్పుడో ఎప్పుడో అనే సినిమా చేశారు కానీ ఆ సినిమా అసలెప్పుడు వచ్చి వెళ్లిందో కూడా ఆడియన్స్ కు తెలియలేదు. అయితే ఆ సినిమా ఫ్లాపైనప్పటికీ రుక్మిణికి అవకాశాలు మాత్రం బాగానే వస్తున్నాయి.ఆల్రెడీ ఎన్టీఆర్- ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న సినిమాలో హీరోయిన్ గా నటిస్తున్న రుక్మిణి, కాంతార సినిమాతో మంచి బ్లాక్ బస్టర్ అందుకోవడంతో ఈ మూవీ తర్వాత తనకు అవకాశాలు విపరీతంగా వస్తున్నట్టు తెలుస్తోంది. ఆల్రెడీ పలు పాన్ ఇండియా సినిమాల్లో నటిస్తున్న రుక్మిణి, రామ్ చరణ్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమాలో కూడా ఎంపికైనట్టు వార్తలొస్తున్నాయి.ఇవి కాకుండా రుక్మిణి ఇప్పుడు మరో తెలుగు సినిమాకు సైన్ చేసినట్టు తెలుస్తోంది. శర్వానంద్ హీరోగా శ్రీను వైట్ల దర్శకత్వంలో రానున్న ఓ సినిమాలో రుక్మిణిని హీరోయిన్ గా ఫైనల్ చేసినట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ మూవీ మార్చి నుంచి రెగ్యులర్ షూటింగ్ కు వెళ్లనున్నట్టు తెలుస్తోంది. వరుస ఫ్లాపుల్లో ఉన్న శ్రీను వైట్ల ఈ సినిమాతో ఎలాగైనా మంచి హిట్ అందుకుని సాలిడ్ కంబ్యాక్ ఇవ్వాలని చూస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించనున్న ఈ మూవీలో మరో సీనియర్ హీరో నటించనున్నట్టు తెలుస్తోంది. మొత్తానికి రుక్మిణికి పెద్ద బ్యానర్లలో అవకాశాలు మాత్రం వరుస పెట్టి వస్తున్నాయి.

## అనసూయ వ్యాఖ్యలపై రాశి ఫైర్.. 'పేరు' ఎత్తకుండా స్ట్రాంగ్ కౌంటర్

హీరోయిన్స్ డ్రెస్సింగ్ పై టాలీవుడ్ యాక్టర్ శివాజీ చేసిన కామెంట్స్ ఎంతటి దుమారాన్ని రేపాయో అందరికీ తెలిసిందే. అయితే ఆ కాంట్రవర్సీలోకి సింగర్ చిన్మయి, యాంకర్ అనసూయ వచ్చి చేరారు. దీంతో కొందరు వారిద్దరికీ సపోర్ట్ చేస్తుండగా.. మరికొందరు కొన్ని ఎగ్జాంపుల్స్ తో తీవ్రంగా మండిపడుతున్నారు.ముఖ్యంగా అనసూయ ఓ కామెడీ షోలో చేసిన కామెంట్స్ కు సంబంధించిన వీడియోలు పోస్ట్ చేస్తూ ఫైర్ అవుతున్నారు. అందులో భాగంగా ఓ వీడియో ఫుల్ వైరల్ అవుతోంది. షోలో భాగంగా హైపర్ ఆది చేసిన స్కిట్ లో 'నువ్వు రాశి



గారి ఫలాల గురించి మాట్లాడుతున్నావా' అని అనసూయ అంటే.. ఆది 'అవి రాశి గారి ఫలాలు కాదు రాశిఫలాలు' అని అంటాడు. దీంతో అది అసభ్యకరమైన పదమని నెటిజన్లు ఇప్పటికే కామెంట్లు పెట్టారు.అయితే ఇప్పుడు సీనియర్ నటి రాశి, ఆ వీడియోపై రెస్పాండ్ అయ్యారు. శివాజీ చేసిన కామెంట్స్ పై కూడా మాట్లాడారు. మైక్ దొరికితే ఏదో ఒకటి మాట్లాడాలని కాదని, తన గురించి మాట్లాడాలని అనుకుంటున్నానని తెలిపారు. శివాజీ మాట్లాడింది 100 % తప్పు అని అనని చెప్పారు. హీరోయిన్స్ గురించి కాదు కానీ, అనుకోకుండా రెండు పదాలు అనుకోకుండా దొర్లాయని అన్నారు. దానికి సారీ కూడా చెప్పారని అన్నారు.అదే సమయంలో తన గురించి అనుకోకుండా ఇందులోకి లాగారని చెప్పుకొచ్చారు. "ఓ ఛానెల్ లో వచ్చే షో నుంచి నాకు ఆ మధ్య కాల్ వచ్చింది. ప్రేయసి రావే మూవీ స్కిట్ చేద్దామనుకుంటున్నాను మేడమ్.. మీరు చేయాలని అన్నారు.కానీ కొన్ని ఎపిక్స్ ను టచ్ చేయకూడదు. ప్రతి ఆర్టిస్ట్ కు ఒక మూవీ ఉంటుందని చెప్పా. చిన్నపిల్లలందరూ నన్ను గుర్తు పడుతున్నారు అంటే ప్రేయసి రావే వల్లే అని చెప్పా" అని తెలిపారు.జడ్జిగా రమ్మంటే వస్తానేమో కానీ స్కిట్ మాత్రం చేయలేనని చెప్పాను. కానీ వారు ఆ స్కిట్ చేశారు. రాశిఫలాలు అనే పదానికి ఆ యాంకర్ రాశి గారి ఫలాల గురించి మాట్లాడుతున్నావా అని అడిగింది. ఒక మహిళ.. అలా ఎలా అసలు అడుగుతుంది? కానీ ఆ యాంకరే ఇప్పుడు బాగా మాట్లాడుతుంది. రాశి ఫలాల్లో నేను లేను. నా పేరు విజయలక్ష్మి. అందులో నేను లేను. కానీ రాశి గారులో నేను ఉన్నాను" అని తెలిపారు."ఆ మాట అన్నాక జడ్జి కూడా హహ్హహ అని నవ్వింది. నేను ఆ ప్లేస్ లో ఉంటే ఏంటి డైలాగ్ అని అడిగేదాన్ని. కామిక్ చేయవచ్చు కానీ బాడీ షేమింగ్ చేయడానికి కన్న తల్లిదండ్రులకు కూడా హక్కు లేదు. నేను ఆ విషయాన్ని లీగల్ చేద్దామనుకున్న.. కానీ మా అమ్మ ఎందుకు ఇది అని అనేసరికి ఆగిపోయాను" అంటూ రాశి చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఆమె కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM